జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 87 | హైదరాబాద్, జూన్ 11 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



# పెండింగ్‌లు ఉండొద్దు.. పథకాలు ఆగొద్దు..

## ఎన్నికలకు సిద్ధమవుతున్న కేసీఆర్

హైదరాబాద్ : ఎన్నికల వేడి మొదలైంది. ఎలక్షన్ పోరులో బీఆర్ఎస్ సర్కార్ హ్యాట్రిక్ దిశగా పథకాలు, పెండింగ్‌లు లేని హామీలతో దూసుకుపోతున్నది. ఈ దిశగా కార్యాచరణ మొదలు పెట్టింది. రాష్ట్రమంతటా అందరికీ నచ్చి, అన్ని వర్గాలనూ మెచ్చే పథకాలు, ప్రజాకర్శక విధానాలకు సాన బెడుతున్నది. బీసీలకు సరికొత్త పథకంతో రూ.లక్ష ఉచిత సాయంతో వారి మనసులను దోచేస్తోంది. ఇదే స్పీడ్‌తో అన్ని వర్గాలకూ చేరువయ్యేలా ముమ్మరం కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో అసంపూర్తిగా ఆగిపోయిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల పూర్తి దిశగా ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో సరికొత్త పథకాలు, పాత పథకాల గ్రౌండింగ్ దిశగా కార్యాచరణ పెంచింది.ఎన్నికల ఏడాది కావడంతో పాలనలో వేగం పెంచే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రజల ఆకాంక్షలు, అవసరాల దిశగా దృష్టి కేంద్రీకరించారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న సమస్యలు, ప్రజల డిమాండ్లను తెలుసుకుంటున్నారని సమాచారం. ఇందుకు ప్రజా ప్రతినిధులు మొదలుకొని అధికారులతో వివిధ రూపాల్లో సమాచార సేకరణ చేస్తున్న ఆయన త్వరలో పలు కీలక ప్రకటనలు చేయనున్నారని తెలుస్తోంది. రెండోసారి అధికారం చేపట్టి ఐదేళ్లకు చేరుతున్న నేపథ్యంలో కీలక సంస్కరణల దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ధరణి పోర్టల్‌పై మరింత మెరుగైన పద్ధతి, త్వరలో పోడు భూములకు పట్టాలు, సొంత ఇంటి జాగ ఉన్నవారికి రూ.3లక్షల ఆర్థిక సాయం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, ధాన్యం కొనుగోళ్లు, ముందస్తు సాగు, రైతుబంధు, పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ, కొత్త పింఛన్లు, ఇతర నూతన పథకాలపై కీక ప్రణాళికలు ఖరారు చేస్తున్నారు. ఇక రాష్ట్ర అప్పులపై కేంద్ర ఆంక్షలను ఎండగట్టేలా దృష్టిసారించింది. (మిగతా 2లో..)

# ప్రగతి నివేదిక సభ పై ... భిన్నాభిప్రాయాలు..!

**ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ పై జిల్లావ్యాప్తంగా చర్చలు**

**నూతన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినా క్యాడర్ లో అసంతృప్తి**

**ప్రశ్నిస్తే పారిపోయాడని చర్చించుకుంటున్న నిరుద్యోగ ఉద్యోగ యువత.**

**ఎమ్మెల్యేల ముఖాల్లో కానరాని ఆనందం, క్యాడర్లో జోష్ నింపని బహిరంగ సభ**



**కామెర వెంకటస్వామి**
**మంచిర్యాల బ్యూరో, విశ్లేషణాత్మక కథనం.**

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ విధానం వేలాది మందికి వినిపించడానికి బహిరంగ సభ కంటే గొప్ప వేదిక మరొకటి ఉండదు. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం, నాయకుల ముఖాల్లో వెల్లి విరిసే ఆనందం ఒకెత్తయితే, మీడియా ప్రచారం, ప్రజల్లో చర్చలు, మరెంతో ప్రచారం పార్టీ కి అనుకూలిస్తాయి. తెలంగాణ దశాబ్ది వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగలా నిర్వహించు కుంటున్న సందర్భంలో జిల్లా కేంద్రంలో నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి చే ప్రారంభించుకోవడం, టిఆర్ఎస్ పార్టీకి మంచి అవకాశంగా పార్టీ శ్రేణులు భావించాయి. పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి ప్రగతి నివేదిక బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభ తమకు అనుకూలిస్తుందని స్థానిక ఎమ్మెల్యే లు, కార్యకర్తలు, అభిమానులు అంచనాలు వేసుకున్నారు. ఐతే శుక్రవారం నిర్వహించిన కేసిఆర్ బహిరంగ సభ తరువాత వారి అంచనాలు తలక్రిందులు అయ్యాయనే చర్చ జరుగుతోంది.

**నూతన పథకాల పై ఆసక్తి చూపని ప్రజలు**



ఇది ఎన్నికల సమయం ఒక సంక్షేమ పథకం ప్రవేశ పెట్టేముందు తమకు ఏవిధంగా లాభం చేకూరుతుందో ఒకటికి వంద సార్లు ఆలోచిస్తారు. గతంలో వచ్చిన సంక్షేమ పథకాల సందర్భం పరిశీలిస్తే తెలిసి పోతుంది. ఐతే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక బహిరంగ సభలో కేసీఆర్ ప్రకటించిన వికలాంగులకు రూ. వెయ్యి పెంపు. గృహలక్ష్మి పథకం, వృత్తి కులాలకు లక్ష రూపాయల నగదు సహాయం. రెండో విడత గొర్రెల పంపిణీ లాంటి ప్రకటనలపై ప్రజలనుంచి అనుకున్నంత స్పందన రావడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు గతంలో కేసిఆర్ ప్రకటిం చిన పలు పథకాలు విఫలం కావడం, మరి కొన్ని పథకాల్లో అవినీతి జరగగా లబ్ది దారులే అసంతృప్తి వ్యక్తం చేయడం అనేక కారణాలు చెప్పుకోవచ్చు. ఖజానా లేదని అధికారులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని మరింత అప్పులపాలు చేస్తూ ఎన్నికల కోసం సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నారని స్థానిక ప్రజల నుంచి విమర్శిలు వస్తున్నాయి. (మిగతా 2లో..)



## హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం..

హైదరాబాద్: తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మధ్యాహ్నం వరకు ఎండలున్నప్పటికీ సాయంత్రమయ్యే సరికి వాతావరణం చల్లగా మారిపోయింది. సాయంత్రం కురిసిన జల్లులతో వాతావరణం చల్లబడటంతో నగరవాసులు కొంత రిలీఫ్ పొందారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఇవ్వాల సాయంత్రం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, మియాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, సుచిత్ర, కొంపల్లి, గాజులరామారం, సురారం, కూకట్‌పల్లి, బాలానగర్, చింతల్, నార్సింగి, కొంపల్లి, కోకాపేట్, అల్వాల్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, పటాన్‌చెరు, నిజాంపేట, లింగంపల్లి, నేరెడ్‌మెట్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.

## సర్వే ప్రాతిపదికనే టికెట్లు: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పని చేసినవారిని తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఇందుకు కర్ణాటకలో మంత్రి పదవి దక్కించుకున్న బోసురాజే ఉదాహరణ అని చెప్పారు. గాంధీభవన్‌లో నిర్వహించిన సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా నాలుగు తీర్మానాలు చేసినట్లు తెలిపారు.. ఎఐసీసీ సెక్రెటరీలు బోసురాజు, నదీమ్ జావీద్‌లను అభినందిస్తూ, కొత్తగా నియమితులైన సెక్రెటరీలకు స్వాగతం పలుకుతూ 2 వేర్వేరు తీర్మానాలు చేసినట్లు పేర్కొన్నారు. బోయిన్‌పల్లిలోని రాజీవ్ గాంధీ నాలెడ్జ్ సెంటర్ శంకుస్థాపనకు సోనియాగాంధీని ఆహ్వానించాలని సభ మరో తీర్మానం చేసింది.మరోవైపు సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క పాదయాత్ర 1000కి.మీ పూర్తయిన సందర్భంగా ఆయన్ను అభినందిస్తూ తీర్మానం చేశారు. పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు ఇన్‌ఛార్జిలుగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒక నివేదిక పంపాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఆరు నెలలు కష్టపడి పని చేయాలని, పనితనం ఆధారంగానే టికెట్లు వస్తాయని చెప్పారు. " సర్వేల ప్రాతిపదికనే టికెట్లు ఇస్తారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోంది. అందుకు అందరం కలిసికట్టుగా పని చేయాలి." అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసే వారికి టీఎస్‌పీఎస్సీ సూచనలు




హైదరాబాద్: తెలంగాణలో 503 గ్రూప్-1 సర్వీసు ఉద్యోగాల భర్తీకి ఆదివారం ఉదయం 10.30 నుంచి ఒంటి గంట వరకు టీఎస్‌పీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనుంది. దీని కోసం ఇప్పటికే 994 కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. పరీక్ష ప్రారంభ సమయానికి 15 నిమిషాల ముందు గేట్లు మూసివేస్తామని టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో పేర్కొంది. పరీక్ష కేంద్రంలోకి వాచీలు, హ్యాండ్ బ్యాగ్‌లు, పర్సులు అనుమతించబోరు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకోవాలి. షఉ ధరించకూడదు. నలుపు లేదా నీలం రంగు పెన్ను మాత్రమే వాడాలి. జెల్, ఇంకు పెన్ను, పెన్సిళ్లను స్కానర్ గుర్తించదు. వైట్‌నర్, చాక్ పౌడర్, బ్లేడు, ఎరేజర్‌తో బబ్లింగ్ చేసే ఓఎంఆర్ షీట్ చెల్లదు" అని టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. పరీక్షలో అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ పరీక్ష కోసం 3,80,072 మంది దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.

## ఖమ్మం పత్తి మార్కెట్‌లో అగ్నిప్రమాదం




ఖమ్మం: ఖమ్మం పత్తి మార్కెట్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. అందులో నిల్వకు ఉంచిన పత్తి బస్తాలకు మంటలు అంటుకున్నాయి. దీంతో షెడ్డులో ఉన్న దాదాపు 1600 పత్తి బస్తాలన్నీ కాలిపోయినట్లు తెలుస్తోంది. పక్క షెడ్డులోని బస్తాలకు కూడా మంటలు వ్యాపించే క్రమంలో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసి నిల్వ చేసుకున్న వ్యాపారికి సుమారు రూ.1.25 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా.

## తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఆధునిక సంస్కరణలే పునాదిరాళ్లు : కేటీఆర్



హైదరాబాద్: శరవేగంగా పరుగులు పెడుతున్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఆధునిక సంస్కరణలే పునాదిరాళ్లు అని మంత్రి కేటీఆర్ అన్నారు. టీఎస్ ఐపాస్ విధానంతో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామమైందని కొనియాడారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉద్దేశించి కేటీఆర్ ట్వీట్ చేశారు."భూమి చుట్టూ అల్లుకున్న సవాలక్ష చిక్కుముళ్లను విప్పేందుకు ప్రజల కోసం ప్రయోగించిన బ్రహ్మాస్త్రం ధరణి పోర్టల్. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ నుంచి నూతన కలెక్టరేట్ల నిర్మాణం వరకు.. తండాలు, గ్రామ పంచాయతీల నుంచి నూతన రెవెన్యూ డివిజన్లు, మండలాలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల వరకూ తెలంగాణలో తీసుకొచ్చిన ప్రతి సంస్కరణ భవిష్యత్ తరాలకు వెలకట్టలేనిది" అని కేటీఆర్ పేర్కొన్నారు.



# భిన్నాభిప్రాయాలు..?

(మొదటిపేజీ తరువాయి)

**పార్టీ క్యాడర్ లో గందరగోళం**

ప్రజల మధ్య ఎంత ఉన్నా... తమ నాయకుని ద్వారా సభల్లో , సమావేశాల్లో గుర్తించబడి , స్థానిక ప్రజల్లో మెప్పు పొందాలని క్రింది స్థాయి నాయకులు భావిస్తారు. ఆ గుర్తింపు ద్వారా ప్రజల్లోకి వెళ్లి మరింత ఉత్సాహంగా పనుల చేస్తారు. ఐతే ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థానిక ఎమ్మెల్యే లకు అంతగా ఉత్సాహం నింపలేదని ఆ పార్టీ లో కొందరు చర్చించుకుంటున్నారు. నిజానికి కొందరు ఎమ్మెల్యేలను కేసిఆర్ పక్కన పెడుతున్నాడని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో , అధిష్టానం తమకు మాట ఇచ్చిందని కొందరు, కేటిఆర్ క్లాస్మేట్ అని ఒకరు , స్థానిక ఎమ్మెల్యే లను టార్గెట్ చేస్తూ , వారిని అవినీతి పరులుగా అధికార పార్టీ కి చెందిన నాయకులు కొందరు కార్యకర్తల లలో గందరగోళం సృష్టిస్తున్న సందర్భంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ తీరు పట్ల ఆయా వర్గాల కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నట్లు సమాచారం.

**ప్రశ్నిస్తే పారిపోయాడు....?**

ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు వివరిస్తున్న సందర్భంలో మా నిరుద్యోగ భృతి ఏమైంది కేసీఆర్ ..? అంటూ నిరుద్యోగ యువత కేసిఆర్ హామీలపై గొంతెత్తి అరవడం కొత్త చర్చకు దారి తీసింది. సమాధానం చెప్పలేక అర్ధాంతంగా ఉపన్యాసం ముగించుకొని ముఖ్యమంత్రి వెళ్లడం పట్ల జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువత లో చర్చ జరుగుతుంది. అదేవిధంగా గత కొంత కాలంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై పోరాటం జరుగుతుంది. ఈ పద్యంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ హామీ ఇచ్చారు..! ఐతే ముఖ్యమంత్రి సభ సందర్భంగా కార్పోరేట్, పెట్టుబడి దారి వర్గాలకు చెందిన మీడియా సంస్థలకు విప్పు ప్రాధాన్యత ఇచ్చాడనే విమర్శలు వచ్చాయి. తమ కార్యకలాపాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటామని ఆయన పేర్కొన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో అధికార పార్టీ పై అసంతృప్తి తో ఉన్న విలేకరులకు ముఖ్యమంత్రి ఇండ్లు , ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడనే విషయం ప్రకటించిన బాల్క సుమన్ బహిరంగ సభలో కేసీఆర్ ద్వారా ఈ హామీ ఇస్తాడనుకున్న జర్నలిస్టుల కు సైతం నిరాశే మిగిలింది. ముఖ్యమంత్రి పర్యటన జిల్లాలోని అనేక వర్గాలకు అసంతృప్తి మిగిల్చిందని చర్చ జరుగుతుంది.

## టిఎక్స్ హాస్పిటల్స్ సిబ్బందికి రోడ్డు భద్రత ట్రాఫిక్ పై అవగాహన సూచనలు



వేడిపల్లి, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): పోలీస్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బేగంపేట, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ జి శంకర్ రాజు, బేగంపేట్ టిటిఐ స్టాఫ్ ఎస్ ఐ జ్యోతి, చక్రధర్, చిరంజీవి, నరేందర్ ఆధ్వర్యంలో కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో టిఎక్స్ హాస్పిటల్స్ సెక్యూరిటీ, నర్సింగ్ సిబ్బందికి రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సిబ్బందికి రాంగ్ రూట్ వెళ్లడం, సెల్ ఫోన్ డ్రైవింగ్,స్టాప్ లైన్, ట్రైబల్ రైడింగ్,పాదాచారులు జీబ్రా క్రాసింగ్ వద్ద వెళ్ళునపుడు వాహనాదారులు వాహనాలు ఆపాలని సూచించారు. ఇవే కాకుండా ట్రాఫిక్ పోలీసులు ఏ విధంగా రోడ్ల పై ట్రాఫిక్ నియంత్రనలు చేస్తారు వాటిని గురించి వివరించారు. యువత వాహనాలు అతి వేగంతో ట్రాఫిక్ నియమాలు తెలియక నడిపి ఇతరులకు ఆక్సిడెంట్ చేసి ఇరువూరికి ఆరోగ్య, ప్రాణ, ఆస్థి నష్టలు సంభవిస్తున్నాయి అన్నారు .వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు.రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 మంది హాస్పిటల్ సెక్యూరిటీ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఏసిపి జి శంకర్ రాజు హాస్పిటల్ సిబ్బందికి రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగహన కల్పించారు .మైనర్లకు వాహనాలు నడపటానికి ఇవ్వడం చట్టం దృష్టిలో నిషేధం అన్నారు.18 సంవత్సరాలు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనాలు నడపాలనారు.వాహనాలకు పిట్నెస్ సర్టిఫికెట్,ఇన్సూరెన్స్,పొల్యూషన్ సర్టిఫికెట్ అవసరం అన్నారు.అంతే కాకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ హాస్పిటల్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సీఓఓ వోడ్నాల శ్రీకాంత్, యూనిటీ హెడ్ దిలీప్ రెడ్డి, హెచ్ ఓ డి ప్రశాంత్, నర్సింగ్ సూపర్డెంట్ తాహెర్టే, హెచ్ ఆర్ మేనేజర్ పద్మలత, డాక్టర్ స్వరూప, హాస్పటల్ నర్సింగ్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## చేవెళ్ల కోర్ట్ లో లోక్ అదాలత్, 4928 కేసులు పరిష్కారం

**ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కేసులకు పరిష్కారం**

**శనివారంతో ముగిసిన లోక్ అదాలత్**



చేవెళ్ల జూన్ 10,(ప్రజాపాలన): చేవెళ్ల కోర్టు ప్రాంగణంలో గత పది రోజులుగా కొనసాగుతున్న జాతీయ లోక్ అదాలత్ శనివారం ముగిసింది. ఈ లోక్ అదాలత్ లో 4928 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో కోర్టుకు ఫైన్ రూపంలో 33,24640 రూ వచ్చినట్టు తెలిపారు. లోక్ అదాలత్ ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న కేసులు పరిష్కారం అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జి పి .శ్రీదేవి తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ మెట్రోపాలిటన్ జడ్జి కిరణ్ కుమార్,సీనియర్ రిటైర్డ్ జడ్జి సాంబశివరావు,బార్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్,మల్లేష్,చేవెళ్ల,షాబాద్ శంకర్పల్లి సిఐలు ప్రసన్నకుమార్ వెంకటేశ్వర్లు,గురువయ్య,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పథకాలు ఆగొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

ఆయా అంశాలపై శాఖల వారీగా వివరాలపై అధికారులతో చర్చించి సమగ్ర నివేదికను సిద్ధం చేయనున్నారని సమాచారం. 14, 15వ ఆర్థిక సంఘం సిఫార్సులను కేంద్రం పట్టించుకోకపోవడంతో జరిగిన ఆర్థిక నష్టంతోపాటు, గ్రాంట్లు, రాష్ట్ర హక్కుగా రావాల్సిన నిధుల చెల్లింపుల్లో జాప్యంపై కేంద్ర ప్రభుత్వంపై అధికారులతో చర్చించనున్నట్లు తెలిసింది. సెస్‌ల పేరుతో పన్నుల వాటాను 41శాతంనుంచి 29శాతానికి కుదించిందని రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహంగా ఉన్నది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు రూ. 1350కోట్లు, 14వ ఆర్థిక సంఘం సూచించిన స్థానిక సంస్థలకు రూ.315కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు రూ.502కోట్లు పన్నుల పరిహారం రూ.723కోట్లు పెండింగ్‌లో పెట్టడంపట్ల ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

**ఇప్పటికే భారం రెండింతలకు..**

రైతు రుణమాఫీ, రైతుబంధులతోపాటు కొత్తగా సామాజిక పింఛన్ల పెంపుతో ఖజానాపై మరింత భారం పడింది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన అనేక కార్యక్రమాలు, చర్యలతో గడచిన తొమ్మిదేళ్లుగా ఆర్థిక సుస్థిరతను కొనసాగించుకుంటూ ముందుకు సాగుతోంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా వ్యయాలు, వేతనాలతో సతమతమవుతూనే అంతే గొప్పగా ఆర్థిక స్థిరత్వానికి ముందుచూపుతో కీలక చర్యలు తీసుకుంటున్నది. గతేడాదికంటే రూ.1500కోట్లు అదనంగా ఒక్క ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పింఛన్లపైనే భారం పెరిగినప్పటికీ పీఆర్సీ ప్రకటన వంటి అంశాల్లో జాప్యం చేయలేదు.అంతేస్థాయిలో ఇతర వ్యయాలు కూడా భారీగా పెరగ్గా, రాబడిని అంతకంతకూ పెంచుకునేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. బకాయిల వసూలుకు వన్‌టైం సెటిల్‌మెంట్ వంటి పథకాలను ప్రవేశపెట్టింది. రానున్న ఎనిమిది మాసాలను నేర్పుగా ఆర్థికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేసే చర్యలపై సర్కార్ దృష్టిసారించిందని చెబుతున్నారు.

**కేంద్రం వద్ద పెండింగ్‌లేమిటీ?**

జీఎస్టీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జీఎస్టీ పన్నుపై పున:సమీక్ష చేయాలని డిమాండ్‌ను కేంద్రం ఎప్పటినుంచో పెండింగ్‌లో పెట్టింది. చేనేతపై జీఎస్టీ ఎత్తివేయాలని కూడా తెలంగాణ కేంద్ర ప్రభుత్వానికి చెబుతూ వస్తోంది. అదేవిధంగా వ్యవసాయ రంగానికి ప్రతిబంధకాలుగా ఉన్న పలు అంశాలపై నియంత్రణలు, పన్నులను ఎత్తివేసి మినహాయింపులను తెలంగాణ కోరుతోంది. నీతి ఆయోగ్ సిఫార్సులను అమలు చేసి తెలంగాణకు ఆర్థిక సాయం అందించాలని, కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్ర వాటా పెంచాలన్న డిమాండ్‌పై కేంద్రం ఎటువంటి సానుకూల నిర్ణయం తీసుకోలేదు. ఇక రుణాలపై ఉన్న ఆంక్షలు, ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి పెంపు, ప్రధానంగా కార్పొరేషన్ల రుణాలకు ఉన్న ఆటంకాల తొలగింపుపై ఇప్పటికీ సందిగ్ధత కొనసాగుతూనే ఉన్నది.

**దిక్కూ మొక్కూలేదు**

ఆర్థిక సంఘం, ఆర్బీఐ, నీతి ఆయోగ్ వంటి సంస్థలు సిఫార్సులు చేసినా కేంద్ర పన్నుల్లో వాటా తగ్గుదల. సిఫార్సుల అమలులో నిర్లక్ష్యం వహించడం తెలంగాణకు నష్టంగా మారుతోంది. 15వ ఆర్థిక సంఘం సూచించిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకు నిధులు అందించాలని, విభజన హామీలకు బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని తెలంగాణ ప్రధానంగా ప్రస్తావించింది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలకు రూ. 25వేల కోట్లు చెల్లించలేదని, కాళేశ్వరానికి ఆర్థిక సాయం చేయలేదని మరోసారి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెలంగాణ సర్కార్ తీసికెళ్లింది.

వరంగల్ మెట్రో ప్రాజెక్టుకు ఆర్థిక సాయం, 1992లో మ73 రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయతీరాజ్ వ్యవస్థ ఆరంభమైందని, ఈ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో పంచాయతీలకు నిధులను అందించాలని తెలంగాణ పలు సందర్భాల్లో కోరింది. ట్రైబల్ యూనివర్సిటీకి నిధులు, మెట్రో సిటీ హైదరాబాద్‌కు కేటాయింపులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కేటాయింపులపై కేంద్రం రూ. 25వేల కోట్ల భారీ కోతలు విధించిన నేపథ్యంలో రాష్ట్రానికి వచ్చే నిధుల్లో గండి పడనుంది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రిజియన్(ఐటీఐఆర్) పునరుద్ధరణ వంటి అంశాలపై తెలంగాణ ఎదురు చూస్తోంది.

**ప్రజా సంక్షేమంలో ప్రగతి పథం**

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలులో లేవు. అణగారిన, నిమ్న వర్గాలు, అన్ని నిరుపేద వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం నిధుల్లో వాటా పెంచుతూ సంక్షేమ పథకాలతో ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటునందిస్తోంది. సకల వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సరికొత్త పథకాలను అమలు చేస్తూ తొమ్మిదేళ్ల పాలనలో ఉత్తమ లక్ష్యాలను చేరుకున్నది. రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లలో సంక్షేమ రంగానికి బడ్జెట్‌లో కేటాయింపుల శాతం మూడింతలకు పెరిగింది. 2014-15 తొలి ఏడాదిలో సంక్షేమరంగాలకు రాష్ట్ర ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్‌లో రూ. 24,424కోట్లు కేటాయించగా, గతేడాది నాటికి రూ. 98,425 కోట్లకు చేరుకున్నది. 2015-16లో రూ. 42,510కోట్లు, 2016-17 ఏడాదిలో రూ. 47,949కోట్లు, 2017-18లో రూ. 50,204కోట్లు, 2018-19లో రూ. 56,887కోట్లు, 2019-20లో రూ. 57,910కోట్లు, 2020-21లో రూ. 70,078కోట్లు, 2021-22 ఏడాదిలో రూ. 98,425కోట్లను కేటాయించి తన ఔదార్యాన్ని చాటుకున్నది. ప్రతీ నియోజకవర్గానికి 1500మందికి దళితబంధుపై నిధుల సమీకరణ వేగం పెంచింది.సొంత స్థలం ఉన్న పేదలకు సొంతింటికి రూ. 3లక్షల అందజేతకు కూడా కార్యాచరణ జరుగుతోంది. ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో సహజంగానే మరికొన్ని కొత్త పథకాలు కూడా ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పుడున్న పథకాల ఖర్చు, సబ్సిడీలు, జీతాలు, పింఛన్లు, ఉద్యోగులకు ఇతర వరాలు, పాత పెన్షన్ విధానం వంటి పలు అంశాలపై ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నది.

**ఏ సంక్షేమం ఎందరికి..**

ఆసరా 44,82,682

కళ్యాణలక్ష్మి 12,69,843

గురుకులాల విద్యార్థులు 9,47,200

కార్పొరేషన్ల ద్వారా 18,82,832

మహిళలకు పౌష్టికాహారం 4,77,922

ఉచిత విద్యుత్(రజక, మంగళి) 1,07,352

దళితబంధు 38,323

కేసీఆర్ కిట్ 13,91,000

# బిగ్ ప్లాన్‌లో బీజేపీ, కాంగ్రెస్ ..




2024 ఎన్నికలకు బీజేపీ బిగ్ ప్లాన్ సిద్ధం చేసుకుంటోంది. అటు కాంగ్రెస్ విపక్షాలను ఒక్కటి చేసే పనిలో బిజీగా ఉంది. అయితే...బీజేపీ ప్లాన్ కాస్త భారీగా ఉన్నట్టుగానే తెలుస్తోంది. దేశంలోనే అత్యధిక ఎంపీ సీట్లు ఉన్న యుపీపై స్పెషల్ ఇంట్రెస్ట్ పెడుతోంది కాషాయ పార్టీ. యుపీలో 80 ఎంపీ స్థానాలున్నాయి. ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకుని అత్యధిక సీట్లు సాధిస్తే బీజేపీకి పట్టు దొరుకుతుంది. అందుకే...ఇక్కడ కుల సమీకరణలపై దృష్టి పెట్టింది. ఓబీసీ ఓటర్లను ఆకట్టుకోవాలని భావిస్తోంది. అందుకు తగ్గ బ్రహ్మాస్త్రం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే ఓబీసీ వర్గానికి చెందిన కీలక నేతలు, ఓటర్లతో ప్రత్యేకంగా చర్చించనుంది. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ వర్గంలో వెనకబడిన వాళ్లకు సంక్షేమ ఫలాలు అందేలా వ్యూహాలు రచించనుంది. వీటితో పాటు ఓబీసీ మోర్చా నేతృత్వంలో "థాంక్యూ మోదీ" కాన్ఫరెన్స్ ఏర్పాటుచేయనుంది. యూపీలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ కాన్ఫరెన్స్ నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. అన్ని జిల్లాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేస్తూ...ఓబీసీ ఓటర్లకు దగ్గరవ్వాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు కార్యకర్తలు. ఓబీసీ వర్గానికి చెందిన డాక్టర్లు, సాధువులు, సైంటిస్ట్‌లు, ఆఫీసర్లు, టీచర్లు..ఇలా అందరితోనూ చర్చలు జరిపి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఓబీసీ కాన్ఫరెన్స్‌లో మోదీ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించడంతో పాటు ఈ వర్గ ప్రజలకు ఉన్న హక్కులపైనా అవగాహన కల్పించనుంది. నీట్ ఎగ్జామ్‌లో ఓబీసీ విద్యార్థులకు 27% రిజర్వేషన్‌లు కల్పిస్తామని హామీ ఇవ్వనుంది. అంతే కాదు. మోదీ కేబినెట్‌లోనూ ఓబీసీ నేతలే ఎక్కువ మంది ఉండేలా జాగ్రత్త పడనుంది. ప్రస్తుత మోదీ కేబినెట్‌లో 35% మంది ఈ వర్గానికి చెందిన వాళ్లే కావడం గమనించాల్సిన విషయం. జూన్ 14 నుంచి 20వ తేదీ వరకూ ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని హైకమాండ్ రెడీ అవుతోంది. కర్ణాటక ఎన్నికల తరవాత బీజేపీ ఆత్మపరిశీలనలో పడింది. అటు ఆర్‌ఎస్‌ఎస్ కూడా బీజేపీకి కీలక సలహాలిచ్చింది. ఫలితంగా.. అధిష్ఠానం అప్రమత్తమైం ఇప్పటి నుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలని చూస్తోంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బీజేపీకి కీలక సలహా ఇచ్చింది. "ఆత్మపరిశీలన" చేసుకోండి అని సూచించింది. అంతే కాదు. లోకల్‌గా క్యాడర్ పెంచుకోకుండా ఏ రాష్ట్రంలోనైనా గెలవడం కష్టమేనని తేల్చి చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మా, హిందుత్వ రాజకీయాలు అన్ని చోట్లా పని చేయవని స్పష్టం చేసింది. ఎన్నికల్లో గెలవడానికి ఇవి మాత్రమే సరిపోవని వెల్లడించింది. ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరాన్నీ గుర్తు చేసింది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించడానికి గల కారణాలనూ ప్రస్తావించింది ఆర్‌ఎస్‌ఎస్ .కర్ణాటకలో బీజేపీ జాతీయ రాజకీయాల గురించి పదేపదే ప్రస్తావించిందని చెప్పిన ఆర్‌ఎస్‌ఎస్..కాంగ్రెస్ పూర్తిగా స్థానిక సమస్యలపై దృష్టి పెట్టిందని వివరించింది. కాంగ్రెస్ ఘన విజయం సాధించడానికి ఇదే కారణమని తెలిపింది. ఇక్కడ కుల రాజకీయాలతో ఓట్లు రాబట్టుకోవాలని చూశారని...కానీ కర్ణాటక ఓటర్లు దాన్ని పెద్దగా పట్టించుకోలేదని స్పష్టం చేసింది సంఘ్. మరో వైపు కాంగ్రెస్ సీనియర్ నేత,స్టార్ క్యాంపెయినర్ ప్రియాంక గాంధీ 2024 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నారు. విశ్వసనీయ వర్గాలు ఇదే విషయం చెబుతున్నాయి. సీనియర్ నేతలంతా సమావేశమయ్యాక...హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సోనియా గాంధీ ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి బదులుగా...ఆమె విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నారట. దేశవ్యాప్తంగా స్టార్ క్యాంపెయినర్‌గా ఆమె ప్రచారం చేస్తారట. కేవలం యూపీలో ప్రచారానికి పరిమితం కాకుండా..రాజ్యసభలోనూ ఆమె ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఆమెకు హైకమాండ్ అవకాశం కట్టబెడతారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని ఓ రాజ్యసభ ఎంపీ రాజీనామా చేయడం వల్ల ఆ సీటుని భర్తీ చేసేందుకు ప్రియాంక గాంధీకి అవకాశమివ్వనుంది అధిష్ఠానం. ఎన్నికల్లో పోటీ చేస్తే..ప్రచారంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడం సాధ్యం కాదని భావిస్తోంది హైకమాండ్. అయితే..కొందరు నేతలు మాత్రం "ప్రియాంక గాంధీ పోటీ చేస్తే బాగుంటుంది" అన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్టు సమాచారం. యూపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచీ ఆమె తప్పుకుంటారని మరో సమాచారం. కాంగ్రెస్‌కి గెలిచే అవకాశం ఉన్న రాష్ట్రాల్లో ఆమె భారీ ఎత్తున ప్రచారం చేయనున్నారు. అమేథీ నియోజకవర్గంపై ఏ మాత్రం ఇంట్రెస్ట్ చూపించడం లేదు కాంగ్రెస్. అంతే కాదు. అసలు అక్కడ ఏ అభ్యర్థినీ నిలబెట్టకూడదని నిర్ణయం తీసుకున్నట్టు కూడా తెలుస్తోంది. ప్రధాని అభ్యర్థిని ప్రకటించకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాలని కాంగ్రెస్ భావిస్తోంది. అలా అయితే...మిత్రపక్షాలకూ ఎలాంటి ఇబ్బంది ఉండదని కొందరు సలహా ఇచ్చారట. చాలా రోజులుగా ప్రియాంక గాంధీ తన క్యాంపెయినింగ్ స్టైల్ మార్చేశారు. గతంలో కన్నా చాలా వాడిగా విమర్శలు చేస్తున్నారు. మోదీ సర్కార్‌పై మండి పడుతున్నారు. గతేడాది జరిగిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో హిమాచల్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ విజయం వెనక ఉన్నది ప్రియాంక గాంధీయే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కీలక నేతలందరితోనూ కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజల్ని ఆకట్టుకున్నారు. బీజేపీ నేతలు పదేపదే ''పరివార రాజకీయాలు'' అని విమర్శిస్తున్నా...అందుకు తగ్గ కౌంటర్ ఇస్తూ వస్తున్నారు ప్రియాంక గాంధీ. ముఖ్యంగా ప్రధాని మోదీని టార్గెట్ చేసుకుని గట్టిగానే బదులు చెబుతున్నారు. ఆమెకు తోడు రాహుల్ గాంధీ కూడా స్వరం మార్చారు. "తగ్గేదే లేదు'' అనే స్థాయిలో మోదీ సర్కార్‌పై విరుచుకు పడుతున్నారు.

# పేదల పాలిట పెన్నిధి సీఎం కేసీఆర్

**మాజీ కార్పొరేటర్ జోత్స్నా నాగేశ్వరావు**



వేడిపల్లి, జూన్10 (ప్రజాపాలన ప్రతినిధి): నిరుపేదల పాలిట పెన్నిధి సీఎం కేసీఆర్ అని రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు అన్నారు. దివ్యాశీగులకు పెన్షన్ ను రూ 1000 పెంచుతూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం రూ 3116 పెన్షను వస్తుంది. ఇకపై దివ్యాశీగులకు పెన్షన్ రూ.4116 ఇస్తున్న సందర్భమంగా రామంతాపూర్ డివిజన్ పూనం భవన్ ఫంక్షన్ హాల్ ఆవరణలో మాజీ కార్పొరేటర్ జోత్స్నా నాగేశ్వరావు ఆధ్వర్యంలో దివ్యాశీగులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలభి షేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. మరోసారి కూడా సీఎంగా కేసీఆర్ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని దివ్యాంగులు తెలిపారు. దివ్యాశీగుల బ్రతుకులలో వెలుగులు నింపుతూ పేద ప్రజల దేవుడు సీఎం కేసీఆర్ అని మాజీ కార్పొరేటర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివ్యాశీగులు,బిక్షపతి, రాఘవేంద్ర, బాలకృష్ణ,సరితా,శంకర్,ఫాతిమా,నరేష్ ,శైలాజా ,యాదగిరి ,శ్రావణ్ కుమార్, పద్మ ,చిన్న రావు, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి ,తుట్ నరసింహ,శ్రీనివాస రెడ్డి ,మనీష్ ,మద్దూరి శ్రీనివాస్ ,నందు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గంధం ఫౌండేషన్ రూ10 వేలు ఆర్థిక సహాయం



వేడిపల్లి, జూన్10 (ప్రజాపాలన ప్రతినిధి): రామాంతాపూర్ డివిజన్ శాంతి నగర్ నివాసి అయిన చెరక తిరుపతి (77) అనారోగ్యంతో మృతి చెందారు. తిరుపతి మృతి పట్ల ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి గంధం ఫౌండేషన్ ద్వారా రూ10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పు నర్సింగ్ రావు, రాజు ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బస్ పాస్ మేళా



మధిర జూన్ 10 ప్రజా పాలన ప్రతినిధి:ప్రజల వద్దకు ఆర్టీసీ లో భాగంగా టిఎస్ఆర్టిసి మధిర డిపో వారి ఆధ్వర్యశీలో ది:10-06-2023 శనివారం నిధానపురంలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బాద కృష్ణారెడ్డి సమక్షంలో దివ్యాంగులకు బస్ పాసులు అందజేశారు. ఈ బస్ పాస్ తో లిపల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్సిలి బస్సులలో 50% రాయితీతో ప్రయాణం చేయవచ్చునని, ఇట్టి అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులు అందరూ వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్, ఆర్టీసీ సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాద కృష్ణారెడ్డి,పంచాయతీ సెక్రటరీ రేగండ్ల శ్రీహరి కృష్ణ, ఆర్టీసీ సిబ్బంది నాగుల్ మీర, చిన్న బాబు, ఇస్మాయిల్, దివ్యాంగులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 1000 కిలోమీటర్లు భట్టి విక్రమార్క పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





మధిర జూన్ 10 ప్రజా పాలన ప్రతినిధి: మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిరంగా హనుమంతరావులి కేక్ కట్ చేసి ఎండనక, వాననక... తెలంగాణ ప్రజలకోసం, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా...తెలంగాణలో మోసపోతున్న రైతులు, యువత, బడుగు బలహీన వర్గాల వారికోసం నిత్యం శ్రమిస్తూ... మండుటెండలో పాదయాత్ర చేస్తూ... ప్రజల కష్టాలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ నినాదాలను గడప గడపకు వెళ్లి తెలియజేస్తు అలుపు లేకుండా పాదయాత్ర చేస్తూ వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న భట్టి విక్రమార్క గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేశారు.. వారి పాదయాత్ర ఆయురారోగ్యాలతో మరింత జయప్రదం కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితుమాటి నవీన్ రెడ్డిలి సర్పంచ్ లి మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి సేవాదళ్ అధ్యక్షుడు లిఆదురి శీనులి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్రా ఉద్దండయ్యాలి పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు లిషేక్ బాజీలి ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిగద్దల లాలయ్యాలి కాంగ్రెస్ లినాయకులు ఐలూరి సత్యనారాయణరెడ్డిలి లిఆవుల కిరణ్లి సైదల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు లిమాగం ప్రసాద్, బండారి నరసింహారావు, గద్దల విజయ్, రామారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, శ్రీపాల శెట్టి వెంకటరావు, మైలవరపుచక్రి, జమీల్ పాషా, తోట సాయిలి మొదలగు వారు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభ ను జయప్రదం చెయ్యండి




మధిర జూన్ 10 ప్రజా పాలన ప్రతినిధి:మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఈ నెల 15వ తేదీన ఖమ్మం నగరంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కేంద్ర హెూం శాఖ మంత్రి వర్యులు అమిత్ షా విచ్చేయుచున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయడం కోసం రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు ఈరోజు మధిర బిజెపి పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగినది. నరేంద్రమోడీ పాలన విజయాలు, అభివృద్ధి,ప్రజా సంక్షేమశీ తో పాటు గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకవిదానాలు ను భారీ భహిరంగ సభ ద్వారా ప్రజలకు తెలియజేసేందుకు కేంద్ర మంత్రివర్యులు వస్తున్న సందర్భంగా అభిమానులు, మేధావులు, యువకులు, మహిళామనులు,బూత్ స్థాయినుండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని వేడుకుంటున్నాము. ఈ కార్యక్రమం లో రాష్ట్ర దళితమోర్చ కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, మధిర మండల అధ్యక్షులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, జిల్లా దళిత మోర్చా అధికారప్రతినిధి కనపర్తి ప్రకాష్, జిల్లా నాయకులు మర్సకట్ల స్వర్ణకర్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి కాసిన నాగభూషణం,పట్టణ ప్రధాన కార్యదర్శి పగడాల నాగేంద్రబాబు, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు కే రాము తదితరులు పాల్గొన్నారు.

# మధిర పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**కేసీఆర్ పాలనలో అప్పుల పాలైన మన తెలంగాణ... మిరియాల వెంకట రమణ గుప్తా**



మధిర జూన్ 10 ప్రజా పాలన ప్రతినిధి:మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర పట్టణం లో చేయి చేయి కలుపుదాం దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుందం అనే నినాదంతో కొనసాగుతున్న లిహాత్ సే హాత్ జోడోలి కార్యక్రమన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిరంగా హనుమంతరావు ప్రారంభించారు.. మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్లి ఆధ్వర్యంలో పట్టణం లోని బంజరా కాలనీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు రాహుల్ గాంధీ గారి సందేశ పత్రాన్ని ప్రజలకు అందజేశారు...ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకట రమణ గుప్తాలి మాట్లాడుతూ భట్టివిక్రమార్క మధిరకు తెచ్చిన పనులకు రంగులు వేసి ప్రారంభోత్సవాలు చేయటం తప్ప ఈ బీఆర్ఎస్ మధిర మున్సిపాలిటీ కి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. మిషన్ భగీరథ పేరుతో రోడ్లు మొత్తం ధ్వంసం చేసి గుంతలు గుంతలు చేశారు.. బంజారా కాలనీ లో పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని అన్నారు.

## మధిర కోర్టులో ప్రారంభమైన జాతీయ మెగా లోక్ అదాలత్




మధిర జూన్ 10 ప్రజాపాలన ప్రతినిధి: జాతీయ మెగా లోకాదాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధిర కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి . కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కక్షిదారులు లోకదాలత్ ఉపయోగించుకుని ఆవేశంలో చేసిన నేరాలు నుండి విముక్తి పొందాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. పుల్లారావు, న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు జనార్దన్ రావు ,పూర్ణచంద్రరావు, వెంకట్రావు, విజయ్ కుమార్, జే. రమేష్, .శ్రీను పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నాగలక్ష్మి ,భద్రయ్య, పోతుల కృష్ణారావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు ,సీఐ .మురళి, కోర్టు సిబ్బంది . వెంకన్న, బి . హనీషా ,సుధాకర్ .దివి, శరత్ ,భావన, సరయు ,వెంకటేశ్వర్లు,అనంతశర్మ తదితరులు పాల్గొన్నారు.

## "మాసబ్ చెరువును కబ్జాదారుల నుండి కాపాడాలి..: డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ ను కలిసిన తుర్కయంజాల్ మున్సిపల్ పరిరక్షణ సమితి సభ్యులు



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 10 ప్రజా పాలన ప్రతినిధి :తుర్కయాంజల్ మాసబ్ చెరువు పరిరక్షణ సమితి అఖిల పక్షం ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని కలిసి మాసబ్ చెరువు చెరువు కబ్జా అవుతున్న విషయాన్ని తెలిపి మీ సహకారం కావాలని కోరిన నేతలు..సానుకూలంగా స్పందించిన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మీ పోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ పూర్తి సహకారం ఉంటుందని అతి త్వరలోనే మాసబ్ చెరువును సందర్శిస్తానని హామీ ఇవ్వడం జరిగింది..కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి బోసుపల్లి ప్రతాప్ ,మాసాబ్ చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షులు, పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ,రమావత్ కళ్యాణ్ నాయక్ ప్రధాన కార్యదర్శి గుత్త మహేందర్ రెడ్డి ప్రముఖ న్యాయవాది కె అరుణ్ కుమార్ తూళ్ల నర్సింహ గౌడ్ బి ఎస్ పి నాయకులు గ్యార మల్లేష్ వద్దిగళ్ల బాబు సైదులు భూపాల్ రెడ్డి టిడిపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు రావుల వీరేశం మల్లెల ఉపేందర్ బిజెపి పార్టీ మైలారం బాబు చిత్రం కృష్ణ పట్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు 4.116 రూ పెంచిన కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యేలు





ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 10 ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ రోజు తెలంగాణ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరీష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలన మహోత్సవ సభలో రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , జడ్పి చైర్మన్ అనితా రెడ్డి , అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, మండల, మున్సిపాలిటీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు పెన్షన్లన్ను 1000రూపాయల పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 11, జూన్ 2023

# సకల జనహిత సుపరిపాలన

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ప్రారంభిస్తూ 'తెలంగాణ సత్వర అభివృద్ధికి పరిపాలనా సంస్కరణలు గొప్ప చోదకశక్తిగా పనిచేశాయి' అన్న కేసీఆర్ మాటలు అక్షర సత్యాలు.నీళ్లు, నిధులు, నియామకాలు.. నినాదంతో ఆత్మగౌరవమే ఆలంబనగా సాధించిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పాలనా సంస్కరణకు మొదటి మెట్టు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వం పది జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా పునర్వ్యవస్థీకరించారు. 1,503 కొత్త మండలాలు, 35 రెవెన్యూ డివిజన్లు, 8 మున్సిపల్ కార్పొరేషన్లు, 87 కొత్త మున్సిపాలిటీలు, 4,914 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. వీటి ఏర్పాటుతో పరిపాలన వికేంద్రీకరణతో పాటు ప్రజలకు పాలన మరింత చేరువైంది. అంతేకాదు, అధికారులు, ప్రజాప్రతినిధులలో జవాబుదారీతనం పెరిగింది. పాలన పారదర్శకంగా ఉండటానికి, ప్రజలకు సుపరిపాలన అందించడానికి దోహదపడ్డాయి. ఉమ్మడి ఏపీలో ఉన్న జోనల్ విధానంలోని అస్తవ్యస్తతను తొలగిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త జోనల్ వ్యవస్థను తీసుకువచ్చారు. ఈ విధానం వల్ల తెలంగాణేతరులు మన రాష్ట్రంలోని ఉద్యోగాల్లో చేరకుండా నిలువరించినట్టయింది. జిల్లా, జోనల్, మల్టీజోనల్ ఉద్యోగాల్లో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా ఈ నూతన జోనల్ విధానం రూపొందించింది. అంతేకాకుండా డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ వంటి రాష్ట్రస్థాయి పోస్టులను మల్టీజోన్ విధానంలోకి తీసుకురావడం ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు, దూరదృష్టికి నిదర్శనం. మరోవైపు నూతన జోనల్ విధానం వల్ల రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభ్యర్థులకు సామాజిక న్యాయంతో పాటు సమన్యాయం/ సమానావకాశాలు చేకూర్చడం సాధ్యమవుతుంది. నూతన జోనల్ విధానంలోని 33 జిల్లాలు, 7 జోన్లు, రెండు మల్టీజోన్లలో సైతం ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జీవో-317 ద్వారా దాదాపు 38 వేల మంది ఉద్యోగులను కేటాయించింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ కలెక్టర్ వ్యవస్థను రద్దుచేసి దాని స్థానంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పోస్టులను సృష్టించింది. నూతన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల పకడ్బందీ అమలుకు, స్థానిక సంస్థల పటిష్ఠతకు అదనపు కలెక్టర్ వ్యవస్థ దోహదపడుతుంది. దీంతో స్థానిక సంస్థల పనితీరు మెరుగుపడటంతో పాటు 'పల్లె ప్రగతి', 'పట్టణ ప్రగతి' విజయవంతంగా కొనసాగుతాయి. ఈ విధానం వల్ల సుపరిపాలన ప్రజలకు మరింత చేరువవుతున్నది. అయితే ఈ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లుగా స్థానిక సంస్థలైన పంచాయతీరాజ్‌శాఖ, మున్సిపల్ శాఖలకు చెందిన సీనియర్ అధికారులతో పాటు స్థానిక సంస్థల్లో అనుభవం గల గ్రూప్-1 అధికారులను నియమించాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనకు కేంద్ర బిందువైన సచివాలయాన్ని నూతనంగా నిర్మించడమే కాకుండా, ఈ భవనానికి రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరిట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంగా నామకరణం చేసింది. ఈ సమీకృత సచివాలయంలో గతంలో లేనివిధంగా ఆయా శాఖల కార్యదర్శుల కార్యాలయాలు, సిబ్బంది కార్యాలయాలతో పాటు ఆయా శాఖల మంత్రుల కార్యాలయాలను ఒకేచోట ఏర్పాటు చేసింది. దీంతో ఆయా శాఖల్లో పనిచేస్తున్న సిబ్బంది, శాఖల కార్యదర్శుల, మంత్రుల మధ్య మరింత సమన్వయం ఏర్పడుతుంది. తద్వారా సత్వర నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, ప్రజలకు మరింత త్వరగా పరిపాలన అందజేయడానికి దోహదపడుతుంది. రాష్ట్ర రాజధానిలో పలుచోట్ల విస్తరించి ఉన్న శాఖాధిపతుల కార్యాలయాలను ఒకేచోటకు చేర్చడమే కాకుండా, నూతన సచివాలయానికి దగ్గరలో ఏర్పాటు చేయాలన్న నిర్ణయం హర్షించదగినది. దీనివల్ల ఆయా శాఖాధిపతులకు సచివాలయంలో ముఖ్యమైన సమావేశాలకు హాజరుకావడానికి దూరాభారం తగ్గుతుంది. అంతేకాకుండా ప్రజలకు సైతం సుపరిపాలన మరింత చేరువవుతుంది.పరిపాలనా సౌలభ్యం కోసం, ప్రజలకు సుపరిపాలన అందించడం కోసం ఆయా జిల్లా కేంద్రాల్లో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలను, అంటే.. నూతన జిల్లా కలెక్టరేట్లను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. అన్ని శాఖలకు చెందిన కార్యాలయాలు ఒకేచోట కలెక్టరేట్‌లో ఉండటం వల్ల ప్రజలకు పాలన మరింత దగ్గరవుతున్నది.ఎన్నో ఏండ్లుగా 40 శాఖల్లో పనిచేస్తున్న 5,600 మంది కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 20 వేల మంది వీఆర్వోల సర్వీస్ క్రమబద్ధీకరణ కొనసాగుతున్నది. అంతేకాకుండా 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం కమిటీని నియమించింది. ప్రస్తుతం ఆ ప్రక్రియ కొనసాగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం టీఎస్-బీపాస్ విధానాన్ని ప్రతిష్ఠాత్మకంగా రూపొందించింది. ఈ విధానం ద్వారా భవన నిర్మాణ అనుమతులకు 21 రోజుల్లో సింగిల్ విండో అనుమతి అందజేయబడుతుంది. దీనిద్వారా ప్రజలు కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే అనుమతులు సాధించుకోవచ్చు. సుపరిపాలనలో ఇదొక గొప్ప సంస్కరణ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అగ్రగామిగా ఉండటమే కాకుండా, తెలంగాణ ప్రజలకు సుపరిపాలన అందజేయడంలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నటువంటి ఉద్యోగుల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదినుంచి స్నేహశీలతను కనబరుస్తూనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా ఉద్యోగులకు వేతనాలు పెంచింది. అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకూ వేతనాలను పెంచడం ముదావహం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏపీ పునర్విభజనలో భాగంగా చాలా శాఖల్లోని పోస్టులు ఏపీకి వెళ్లిపోయాయి. అంతేకాకుండా, కొన్ని శాఖల్లో సరైన సిబ్బంది ఉన్నప్పటికీ, కొన్ని శాఖలలో సిబ్బంది కొరత ఉండేది. అందుకే ఆయా శాఖలను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ముఖ్యంగా ఇరిగేషన్, రహదారులు భవనాలు, ఎక్సైజ్ వాణిజ్యపనుల శాఖల్లో పోస్టుల భర్తీ, శాఖలను కూడా పునర్వ్యవస్థీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకత, జవాబుదారీతనం, బాధ్యతతో కూడిన నిర్ణయాలు, ప్రజల భాగస్వామ్యం, ప్రజల అవసరాలకు సత్వర స్పందనతో దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నది. రాష్ట్ర ప్రగతికి ఈ పాలనా సంస్కరణలు చోదకశక్తిగా పనిచేస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

# రాజదండం : రాజ్యాంగం మీద సర్జికల్ స్ట్రైక్



అసలైతే ప్రజాస్వామ్య వ్యవస్థలో మతాల్ని, మత సంబంధమైన పూజా కార్యక్రమాల్ని పక్కనపెట్టి, వాటికి అతీతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఆ విషయాన్ని అతిక్రమించింది. రాజదండం తన చేతికి వచ్చింది గనుక, తనకు పట్టాభిషేకం జరిగిందనీ... ఇక అధికారమంతా తనదే అని ప్రధాని భావిస్తూ ఉండొచ్చు. ఒకప్పుడు నెహ్రూ చేతిలో ఉన్న రాజదండం ఈ రోజు తన చేతిలోకొచ్చిందని సంబరపడుతూ ఉండొచ్చు. అసలు విషయమేమంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజదండానికి గానీ, రాచరికానికి గాని ఎలాంటి విలువా లేదు, ఉండదు ! అన్ని విషయాలలో వివాదాస్పదం అవుతున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవ విషయంలోనూ విమర్శలకు గురైంది. ముఖ్యమైన ప్రతిపక్ష పార్టీలన్నీ ఆ కార్యక్రమాన్ని బహిష్కరించాయి. పరువు కాపాడుకునే ప్రయత్నంలో కేంద్ర హెూంమంత్రి విలేకరులకు రాజదండం విషయం వెల్లడించారు. ఎవరికీ తెలియని ఒక అప్రధానమైన రాజదండాన్ని ఎందుకు తెరమీదికి తెచ్చారూ? అంటే... నూతన పార్లమెంటు ప్రారంభోత్సవ వివాదాన్ని కప్పిపుచ్చుకోవడానికి! నూతన పార్లమెంటు భవనానికి ప్రధాని శంకుస్థాపన చేసినప్పుడే దేశం భగ్గుమంది. అశోక చక్రంపై నిర్మించిన కొత్త సింహాలు రౌద్రంగా వున్నాయన్న విమర్శలొచ్చాయి. ఇప్పుడు మళ్ళీ ఆ భవన ప్రారంభోత్సవం కూడా ఆయనే చేయడం వల్ల విపక్షాలే కాదు, దేశ ప్రజలు సైతం కినుక వహించారు. ఎందుకంటే పార్లమెంటు వ్యవస్థలో మొదటిస్థానం దేశాధ్యక్షులది. తర్వాత రాజ్యసభది. ఆ తర్వాత లోక్‌సభది. ఆ వరుస క్రమంలో లోక్‌సభ నాయకుడిగా ప్రధానిది మూడో స్థానం. మొదటి వారిని వదిలేసి, మూడో స్థానంలో ఉన్నవారు ప్రారంభించడం ఏమిటని విపక్షాలు నిరసన తెలియజేశాయి. మొత్తానికి మొత్తంగా కార్యక్రమాన్నే బహిష్కరించాయి. దేశాధ్యక్షులంటే సుప్రీం కమాండర్ ఆఫ్ ద ఆర్మ్‌డ్ ఫోర్సెస్-సైన్యాధినేత ఎవరో వారే దేశాధినేత అవుతారు. పార్లమెంటులో ఉభయ సభల్ని ఉద్దేశించి ప్రసంగించేది కూడా దేశాధ్యక్షులే. ఇక్కడ లింగ బేధం ఉండదు. అధ్యక్ష స్థానంలో ఉన్నది గిరిజన మహిళనా? భర్త లేని మహిళనా? అని చూడగూడదు. మత మౌఢ్య వ్యవస్థలో మాత్రమే అధ్యక్షులవారిది ఏ కులం? ఏ మతం? భర్త లేదా భార్య జీవించి ఉన్నారా లేదా? అనేవి చూసుకుంటారేమోగానీ, ప్రజాస్వామ్య వ్యవస్థలో వాటిని పక్కన పెట్టాల్సిందే! భారత రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని ప్రతిష్టించాలని కలలు కంటున్న ఆర్.ఎస్.ఎస్-బిజెపి వారి విధానాలు ఈ విధంగా అస్తవ్యస్తంగానే ఉంటాయి. మనువాదులు ఏర్పరిచిన నిచ్చెనమెట్ల కుల సంస్కృతి ప్రకారం ప్రస్తుత ప్రధాని అగ్రవర్ణంవాడు కాదు. పూజలకు అతను ఎలా పనికొచ్చాడూ? పైగా హిందూ ధర్మం ప్రకారం ఏ పూజలైనా సతీసమేతంగా చేయాలి. మరి ఈ ప్రధాని అలా చేయలేదు కదా? వారి ధర్మం ప్రకారం ఒంటిగా చేసిన పూజలు, సాష్టాంగ ప్రమాణాలు అన్నీ మంచి ఫలితాలనిస్తాయా? ఇవి సామాన్యుల అనుమానాలు. మనది ప్రజాస్వామ్య దేశం గనుక, అన్ని మతాలకూ సమానమైన విలువ నివ్వాలి. అలాంటప్పుడు ఏ ఒక్క మతానుసారం హెూమాలు, పూజలు ఎలా నిర్వహిస్తారూ? ఛార్టెడ్ ప్లేన్ పంపి తమిళనాడులోని ఆధీనం మఠానికి చెందిన సాధువులను ఢిల్లీకి పిలిపించుకున్నారు కదా? మరి ఇతర మతాల ప్రతినిధుల్ని నామమాత్రంగానైనా పిలవలేదే? అసలైతే ప్రజాస్వామ్య వ్యవస్థలో మతాల్ని, మత సంబంధమైన పూజా కార్యక్రమాల్ని పక్కనపెట్టి, వాటికి అతీతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఆ విషయాన్ని అతిక్రమించింది. రాజదండం తన చేతికి వచ్చింది గనుక, తనకు పట్టాభిషేకం జరిగిందనీ... ఇక అధికారమంతా తనదే అని ప్రధాని భావిస్తూ ఉండొచ్చు. ఒకప్పుడు నెహ్రూ చేతిలో ఉన్న రాజదండం ఈ రోజు తన చేతిలోకొచ్చిందని సంబరపడుతూ ఉండొచ్చు. అసలు విషయమేమంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజదండానికి గానీ, రాచరికానికి గాని ఎలాంటి విలువా లేదు, ఉండదు! చాలా శ్రద్ధగా గమనించాల్సిన విషయం ఒకటుంది. అలహాబాదు మ్యూజియంలో అప్పుడు పనిచేసిన క్యురేటర్ ఓంకార్ ఆనందరావు వాంఖ్‌డే చెప్పిన దాని ప్రకారం అది ''పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు బహుమతిగా వచ్చిన ఒక బంగారు చేతికర్ర" మాత్రమే. నెహ్రూ తన వస్తువుల్ని మ్యూజియంకు బహూకరించినప్పటి నుండి అంటే 1952 నుండి అది అక్కడే అలహాబాదు మ్యూజియంలో ఉంది. ఇప్పుడు అక్కడ ఉన్నది ఆధీనం మఠం వారిచ్చిన రాజదండానికి ప్రతిరూపం. ఒరిజనల్ రాజదండం, ఢిల్లీ నేషనల్ మ్యూజియంలో ఉంది. నెహ్రూజీ దాన్ని తన స్వంత ఆస్తిగా దాచుకున్నాడని అధికార పార్టీవారు చెప్పడం అబద్ధం. ఎందుకంటే ఆ ఒరిజినల్ రాజదండాన్నే ఢిల్లీ మ్యూజియం నుండి తెప్పించి మోడీగారు పూజలు చేసి కొత్త పార్లమెంట్‌లో ప్రతిష్టించారు. ఏది ఏమైనా ప్రొఫెసర్ మాధవన్ కె. పలట్ చెప్పిన విషయం ఈ దేశ ప్రజలు నమ్మి తీరాలి. ఆయన చరిత్ర పరిశోధకుడు మాత్రమే కాక, ఎంపిక చేసిన నెహ్రూ రచనలకు (సెలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ జవహర్‌లాల్ నెహ్రూ) సంపాదకుడు.అంతే కాదు, నెహ్రూ మెమోరియల్ ఫండ్‌కు ట్రస్టీ కూడా! "రాజదండం మౌంట్‌బాటన్‌కు అందించి, మళ్ళీ తీసుకొచ్చి నెహ్రూకు ఇచ్చారనడం శుద్ధ అబద్ధం! అందుకు ఏ ఆధారమూ లేదు" అని ప్రొఫెసర్ మాధవన్ కె. పలట్ కొట్టిపడేశారు. ఇవన్నీ కేంద్ర హెూం మంత్రిత్వశాఖ అల్లిన తప్పుడు కథలని ఆయన కరణ్ థాపర్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు. అలహాబాదులోని ఆనంద నిలయం నెహ్రూ కుటుంబీకుల స్వంత ఆస్తి. కాలక్రమంలో అది మ్యూజియం అయ్యింది. నెహ్రూ వస్తువులు, వచ్చిన బహుమతులు అన్నీ అందులో భద్రపరిచారు. ఇందిరా గాంధీ వచ్చాక ఆనంద నిలయాన్ని జాతికి అంకితం చేశారు. అప్పటి నుండి అది పబ్లిక్ ప్రాపర్టీ అయ్యింది. నేటి ప్రభుత్వ పెద్దలు నెహ్రూ విలువను తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నట్టే... ఈ విషయంలో కూడా చేశారు. నెహ్రూ కావాలని తన ఆధీనంలో ఉంచుకున్నాడనీ, తన చేతికర్ర అని చెప్పుకున్నాడనీ అభాండాలు వేస్తున్నారు. అధికార మార్పిడికి చిహ్నంగా రాజదండాన్ని నెహ్రూ స్వీకరించలేదు. అధికార మార్పిడి అంటే బ్రిటిష్ రాజు ఛార్లెస్-6 నుండి నాటి తొలి భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ల మధ్య జరగాలి. కానీ జరగలేదు. ప్రజాస్వామ్యంలో దేశాధ్యక్షుడే దేశానికి అధిపతి. ప్రధాని కాదు. అది నెహ్రూ సమయంలోనైనా లేక ఇప్పుడు మోడీ సమయంలోనైనా పద్ధతి పద్ధతే. అలా జరగనప్పుడు దానికి ఏ విలువా ఉండదు. కాంగ్రెస్ నుండి తాము అధికారం హస్తగతం చేసుకున్నామని ఆర్‌ఎస్‌ఎస్ - బిజెపి లు సంబరాలు చేసుకుంటే చేసుకోవచ్చు. నూతన పార్లమెంట్ భవనంలో హెూమాలు, పూజలు, సాష్టాంగ ప్రమాణాలూ చేసి మనువాదం పట్ల తమ భక్తి ప్రపత్తులు చాటుకుంటే చాటుకోవచ్చు. అవన్నీ ఈ దేశ ప్రజల దృష్టిలో అప్రజాస్వామికమైనవి. రాజ్యాంగానికి విరుద్ధంగా ఒక మతానికి సంబంధించిన కార్యక్రమాలు జరిపించడాన్ని అసలు ఎవరూ హర్షించరు. తిరువదుతిరై ఆధీనం మఠంవారు 14 ఆగస్టు 1947న నెహ్రూజీకి రాజదండం బహూకరించినప్పుడు ఇందిరాగాంధీ, పద్మజా నాయుడు ఇద్దరూ అక్కడే ఉన్నారు. ఒకవేళ అది అధికార మార్పిడికి చిహ్నం - అని అనుకుని ఉంటే, వారు ఎన్నో చోట్ల, ఎన్నోసార్లు దాని గురించి మాట్లాడేవారు, రాసేవారు. వారు ఆ పని చేయలేదు. చరిత్రకారులెవరూ ఆ సంఘటనకు ప్రాధాన్యమివ్వలేదు. అదీగాక సి.రాజగోపాలాచారి (రాజాజీ) మనవడు రాజమోహన్ గాంధీ ఎప్పుడూ ఎక్కడా రాజదండం గురించి రాయలేదు. ఎందుకంటే ఆయన రాజాజీ మనవడు మాత్రమే కాదు. ప్రసిద్ధ చరిత్రకారుడు. అంత ప్రాముఖ్యమున్న విషయమైతే ఆయన ఆ విషయాన్ని ఎందుకు వదిలేస్తారూ? గోపాల్‌కృష్ణ గాంధీ అయితే అసలు ఆ విషయమే తనకు తెలియదన్నారు. ఈ సోదరులు పార్లమెంట్ వ్యవస్థలో ఉన్నవారు. ఇటు రాజాజీ అటు గాంధీజీ కుటుంబాలకు చెందినవారు. వారెందుకు అధికార మార్పిడికి చిహ్నం అయిన రాజదండం ప్రసక్తి ఎక్కడా తీసుకురాలేదూ? అంటే ఇది నేటి కేంద్ర హెూం మంత్రి వండి వార్చిన అబద్ధాల వంటకం అని తేలిపోయింది. ఈ వాస్తవాలన్నీ తెలిశాక కేంద్ర హెూంమంత్రి మాటల్లో నిజమెంతో తేటతెల్లమయ్యింది. 1. అలహాబాదు మ్యూజియంలో ఉన్నది ఒరిజనల్ రాజదండం కాదు. దాని ప్రతిరూపం మాత్రమే! ఒరిజినల్ రాజదండం ఢిల్లీ నేషనల్ మ్యూజియంలో ఉంది. దాన్ని నెహ్రూ తన స్వంత ఆస్తిగా దాచిపెట్టుకోలేదు. 2. అది తన బంగారు చేతికర్ర అని ఎప్పుడూ ఎక్కడా చెప్పుకోలేదు. 3. అధికార మార్పిడి జరిగినప్పుడు స్వీకరించింది అని చెప్పడానికి వీలే లేదు. నెహ్రూజీకి అందిన ఎన్నో బహుమతులలో ఇది ఒకటి! 4. ఇప్పుడు అధికారం ఎవరి నుండి ఎవరికి మారిందనీ? బిజెపి-మోడీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా అధికారంలోనే ఉంది. ఇదంతా వృధా ప్రయాస. 5. పెరిగిన ధరలు, నిరుద్యోగం, బ్యాంకు దోపిడీగాళ్ళు, ప్రైవేటుకు పెద్దపీట, మహిళా రెజ్లర్లపై లైంగిక దాడి, పతనమైన రూపాయి విలువ, ఆకలి సూచీలో అట్టడుగు స్థానం, కనీవినీ ఎరుగని రైలు ప్రమాదాలు వంటి ఎన్నెన్నో అంశాల నుండి దేశ ప్రజల దృష్టి మరల్చడానికి - మ్యూజియంలో ఓ మూలపడి ఉన్న వస్తువును తెచ్చి ఈ ప్రభుత్వ పెద్దలు సంచలన వ్యాఖ్యలు చేశారన్నమాట. 6. గత ప్రభుత్వం ఏం చేసిందని మాటి మాటికి ప్రశ్నించే ఈ దేశ ప్రధాని ఇదిగో ఇలాంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు చేసి చూపుతున్నారు.ఆగస్టు 14, 1947 సాయంత్రం, గవర్నర్ జనరల్, చివరి వైస్రాయి అయిన మౌంట్‌బాటన్ - కరాచి నుండి ఢిల్లీ పాలం విమానాశ్రయంలో దిగాడు. ఆయన అప్పుడే పాకిస్తాన్ నుండి తిరిగివచ్చాడు. ఎందుకంటే, ఆ దేశానికి కూడా స్వాతంత్ర్యం వచ్చింది ఆ రోజే. మళ్ళీ ఆ రోజు రాత్రి ఢిల్లీ పార్లమెంటులో ఉండాలి. అక్కడ రాత్రి 11.30కు నెహ్రూజీ తొలిసారి ప్రసంగించబోతున్నారు. అంతటి ముఖ్యమైన కార్యక్రమాల మధ్య ఆధీనం మఠంవారు మౌంట్ బాటన్‌ను కలిసి రాజదండం ఇచ్చారనడం వంద శాతం అబద్ధం. వైస్రాయి అంటే మామూలు విషయం కాదు. ఏ నిముషానికి ఎవరు వచ్చి వెళ్ళారన్నది అంతా రికార్డు ఉంటుంది. ఆ సాయంత్రం తమిళనాడు మఠాధిపతులు మౌంట్ బాటన్ దగ్గరికి వచ్చిన రికార్డేది లేదు. అదంతా ఇప్పటి ఈ హెూంమంత్రి సృష్టించిన రికార్డు! అంతా గమనిస్తే, మరొక విషయం తోస్తుంది. అబద్ధాలతోనైనా...ఏదో విధంగా తమిళనాడులో నేటి స్టాలిన్ ప్రభుత్వాన్ని కదిలించాలన్న పథకాలు సిద్ధమవుతున్నాయేమో! చివరగా ఇంకా ఒక ఆధారం ఉంది. డొమినిక్యు లిపిరిబీ లాప్రి కొల్లిన్స్ కలిసి ఇండియన్ ఇండిపెండెన్స్ మీద 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' అనే ఒక పెద్ద గ్రంథం రచించారు. అందులో అసలు రాజదండం ప్రసక్తే లేదు. అధికార మార్పిడికి రాజదండం చిహ్నమైతే, ఆ రచయితలు దాని గురించి తప్పక రాసి ఉండేవారు కదా? 10-12 శతాబ్దాల నాటి చోళ రాజుల రాజదండాన్ని తవ్వి తీసి ఈ 21వ శతాబ్దానికి తీసుకొచ్చారంటే ఏమనుకోవాలి? ఈ రాజదండం-నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఒక 'సర్జికల్ స్ట్రైక్' అనుకోవాల్సి ఉంటుంది.

# 'డిమో'యిజం

పంతంపట్టి పందెం గెలిచి
పతకం తెచ్చిన పసిడిబిడ్డలకు
అంతంలేని అగచాట్లు.

తీరంచేరని నావల్లాగా భారంతీరని
వేదనలో
రాజధానిలో రాచవీధిలో నిప్పులుగక్కే
అగ్ని ?? పథాల్లో
ఆగకపొంగే కన్నీటి వాగులు.
కీచకనాయకుల కామపు ఘోరాలు
భారతిని బందీచేసే బేడీలు
తల్లికి తగిలే శాపపు శరాలు.

శరీరమంతా గాయాలై శారదపెట్టే
శోకార్తనాదాలు.
కట్టలు తెంచుకున్న
కలకంఠియ కాటుకకంట
వరదలైన కన్నీటి నీరదాలు.
దోపిడి రాజ్యపు దురాగతాలు
దేశద్రోహుల దౌర్జన్యాలు
డిమో ఇజానికి నిదర్శనాలు.

ప్రపంచమంతా ప్రకంపించగా
ప్రళయజ్వాలలు ప్రకోపించగా
పీడితులంతా పిడికిలి ఎత్తి
జాగోసోదర జాగోయంటూ
జోడీ కడితే!
పటాపంచలౌ వంచకరాజ్యం
చెల్లాచెదురౌ 'డిమో'యిజం.
(లైంగిక వేధింపులకు నిరసనగా ఢిల్లీలో రెజ్లర్స్ చేస్తున్న ఆందోళనకు మద్దతుగా)



తాతపూడి రవీంద్రనాథ్ ఠాగోర్

## రాష్ట్ర అవతరణ ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృధా!

**కార్పొరేటర్ స్రవంతి కిషోర్ గౌడ్**



మేడిపల్లి, జూన్10 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న నేపద్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో ఉత్సవాలకు కేటాయించిన నిధులు ఎన్ని? కేటాయించిన నిధులతో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించారు? అనే విషయంపై రైట్ ఆఫ్ యాక్ట్ క్రింద శ్వేత పత్రం విడుదల చేయాలని బోడుప్పల్ కార్పొరేషన్ 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ బోడుప్పల్ కార్పొరేషన్ మేనేజర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ కార్పొరేషన్లో సరైన రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్పొరేషన్లో నిధులు లేవని అభివృద్ధి పనులను చేపట్టకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్సవాల పేరుతో పెట్టిన ఖర్చు పూర్తి వివరాలను రైట్ ఆఫ్ యాక్ట్ కింద పూర్తి సమాచారం అందివాలని కార్పోరేషన్ ఎండికి వినతిపత్రం అందించమని అన్నారు.

## మధిరలో మళ్లీ మొదలైన ఆంధ్ర ఇసుక లారీల పంచాయతీ



మధిర జూన్ 10 ప్రజాపాలన ప్రతినిధి:పర్మిషన్ లేకుండా మధిర పట్టణంలోకి ఆంధ్ర నుండి భారీ ఎత్తున లారీల ద్వారా అక్రమంగా రవాణా చేసి కొన్ని ప్రాంతాల్లో డంపింగ్ చేసన్తూ,ఇదే తరహాలో మధిర రెడ్డి గార్డెన్ ప్రాంతంలో డంపింగ్ కోసం ఆంధ్ర నుండి ఇసుక లోడుతో వచ్చిన లారీ సైడ్ డ్రైనేజీలో దిగబడడంతో కదల్లేని పరిస్థితి ఉన్నాయని,ఈ క్రమంలో ఇసుక లారీ యజమానితో ఒక వ్యక్తి ద్వారా భేరసారాలు సాగించిన అధికార పార్టీకి చెందిన వ్యక్తి బేరం కుదరక పోయేవరకు పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వ్యక్తి ఇసుక లారీపై కేసు నమోదు చేయాలని పట్టు బట్టారు.మధిర ద్వారా ఆంధ్ర నుండి ఎన్నో లారీలు ఇసుకను తరలిస్తూ ఉన్నాయి మరి వాటి పరిస్థితి ఏమిటి?పోలీసు వారు ఇదే తరహాలో ఆంధ్రా నుండి మధిర మీదుగా వెళ్ళు ఇసుక లారీలపై స్పందిస్తారా ,సైడ్ డ్రైనేజీలో దిగబడితే ఇసుక లారీ మేమే పట్టుకున్న, మేమే పట్టించాం అంటూ జబ్బల సరుసుకునేవారు మధిరలో అనేక మంది బడా నాయకుల కు సంబంధించిన కట్టడాలకు ఆంధ్రా నుండి అక్రమంగా ఇసుకను తీసుకు వచ్చినప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు.మధిరలో ప్రస్తుతం రెడ్డి గార్డెన్ దగ్గర్లో ఉన్న ఇసుక అక్రమ డంపింగ్లపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరిక



ప్రజాపాలన కొందుర్గు ప్రతినిధిలి జిల్లేడ్ చౌదరిగూడా మండలం లోని కాస్లాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని కాస్లాబాద్ తండాలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.. సమావేశంలో BRS పార్టీ మండల అధ్యక్షులు,మండల నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచ్ లు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు..60 ఏళ్లలో కానీ పనులను BRS ప్రభుత్వం 9ఏళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది..తండాల్ని గ్రామ పంచాయతీ లు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది, తండాలో మహిళలు నీళ్ల కోసం కొన్ని కిలోమీటర్ల దూరం పోయి నీళ్లు తెచ్చుకునే వాళ్ళు, BRS ప్రభుత్వం వచ్చిన వెంటనే మిషన్ భగీరథ కార్యక్రమంతో తాండాలలో ట్యాంక్లు ఏర్పాటు చేసి నీళు ్ళ అందించిన ఘనత కేసీఆర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చెందుతుంది..గౌరవ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు ప్రతి గ్రామానికి, తాండలకి బిటీ రోడ్డులని వేయడం జరిగింది అలాగే తాండలకి 24గంటల కరెంటు ఉండేటట్లు మండలంలోని వివిధ గ్రామాలలో సబ్ స్టేషన్ లను నిర్మించారు.. గౌరవ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభివృద్ధి చూసి, BRS ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారు... అభివృద్ధి పై అసత్య ప్రచారాలు చేసే కాంగ్రెస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించార ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ హాఫీజ్ ,సీనియర్ నాయకులు బంగారు రాములు,పడగంటి వెంకటేష్ డైరెక్టర్ జబ్బార్ ,స్థానిక కాస్లాబాద్ సర్పంచ్ గోపాల్ యువజన విభాగం అధ్యక్షులు ధీమ గణేష్ ఎంపీటీసీ లు,రాములు సర్పంచ్ లు గూడ స్వామి నీలం నర్సింలు , బాలరాజు ,రవి ,శివమౌళి నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సింలు, ధీమా గణేష్, మోతిలాల్, గౌస్, ఇస్మాయిల్, జంగీర్, సోమేశ్,ధీమా కృష్ణ ధీమానరేష్,కుమార్,చందు నాయక్, పెంటయ్య, గోపాల్ నాయక్ ,రవి నాయక్ రెడ్యా నాయక్ ,చంద్ర శేఖర్ కాస్లాబాద్,కాస్లాబాద్ తండా నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## "బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ ను తక్షణమే అరెస్టు చేయాలి": సిఐటియు జిల్లా అధ్యక్షుడు లోకేష్




ఆసిఫాబాద్ జిల్లా జూన్ 11(ప్రజాపాలన, ప్రతినిధి) : బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ ను తక్షణమే అరెస్టు చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ దేశానికి గోల్డ్ మెడల్స్ తీసుకొచ్చిన మహిళ రేజ్లర్లు తమపై లవంగిక వేధింపులకు పాల్పడిన ఆలిండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను అరెస్ట్ చేసి, కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, సిఐటియు ఆసిఫాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. గత 45 రోజులకు పైగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పోరాటం నిర్వహిస్తున్నారని అన్నారు. మే 28న ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనం ముందు మహా పంచాయతీ నిర్వహించాలని రెజ్లర్లు నిర్ణయించారన్నారు. బిజెపి ప్రభుత్వం తన ఎంపీ ని కాపాడుకోవడానికి ఎంత ప్రయత్నం చేస్తుందో దీన్నిబట్టి అర్థమవుతుందని అన్నారు. శ్వాస ప్రక్రియ పేరుతో బిజ్ భూషణ్ రెజ్లర్లను తాకరానిచోట్ల తాకారని, అనేక రకాలుగా వేధించాడని, ఒక క్రీడాకారిణి గాయపడితే తనతో స్వయంగా బ్రిడ్జిభూషణ్ మాట్లాడుతూ నాతో సన్నిహితంగా ఉంటే నీ వైద్య ఖర్చులు ఫెడరేషన్ భరిస్తానని అన్నట్లు తెలియజేసిందన్నారు. మాకు లొంగిపోతే మీకు ఇందులో భవిష్యత్తు ఉంటుందని, లేకపోతే ఉండదని, అనేక బెదిరింపులకు బ్రిడ్జ్ భూషణ్ పాల్పడినట్లు ఎఫ్ఐఆర్ లో అనేక అంశాలు బయటకు వచ్చాయన్నారు. భేటీ బచావో అంటూ మరోవైపు రెజ్లర్లపై నిర్బంధాన్ని ఉపయోగించడం వేధింపులకు గురి చేయడం అన్యాయం అన్నారు. ఇలాంటి దుర్మార్గులను బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గం అని, ఇప్పటికైనా బ్రిజ్ భూషన్ ను తక్షణమే అరెస్టు చేసి రేజ్లర్లకు న్యాయం చేయాలని, లేకపోతే సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## జేఎస్ఎస్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు..




తల్లాడ(ఖమ్మం), జూన్ 10 (ప్రజాపాలన న్యూస్): జీ.20 జన భాగీదారి ప్రజల భాగస్వామ్యం అనే కార్యక్రమంలో శనివారం బూడిదేంపాడు రేగులచలక గ్రామాలలో జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న లబ్ధిదారుల సెంటర్లలో ఖమ్మం జిల్లా డైరెక్టర్ రాధాకృష్ణ పాల్గొని లబ్ధిదారులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందించడం జరిగినది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఉచిత స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకొని యువతీ, యువకులు,పురుషులు,మహిళలందరు స్వయం శక్తి తో ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ,రాజమణి, రజియా జాస్మిన్, కవిత,పర్వీన్,ఖైరున్నిసా బేగం నాగేశ్వరావు, జె యస్ యస్ స్టాఫ్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి




మేడిపల్లి, జూన్10 (ప్రజాపాలన ప్రతినిధి): హైటెక్ సిటీ మాదాపూర్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని గ్రేటర్ హైదరాబాద్లోని150 డివిజన్లో ఈనెల 16వ తేదీన నూతన వార్డు కార్యాలయాలను ఏర్పాట్లు చేసి ప్రజలకు సుపరిపాలన అందించాలని సదుద్దేశంతో అధికారులు సమన్వయంతో ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజలకు సేవ చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డు కార్యాలయంలో ఏఏ విభాగాలు పనిచేస్తాయో, వార్డు కార్యాలయ ప్రధాన వీధులు , వార్డు ఆఫీసు లక్ష్యాలు, ఫిర్యాదు పరిష్కారం , వార్డు సిబ్బంది ప్రధాన విధులు, వార్డు స్థాయి ఉద్యోగుల విధులు మరియు బాధ్యతలు సవివరంగా వివరిస్తూ సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ లోకేష్ కుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిహెచ్ఎంసి వివిధ శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ ప్రతిష్టకు హాజరైన డాక్టర్ దయానంద్..



తల్లాడ, జూన్ 10 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని బాలపేట గ్రామంలో శనివారం ముత్యాలమ్మ ఆలయ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ మట్టా దయానందును, అన్నారు గూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసురావును, అన్నారు గూడెం విడిసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు ను శాలువాలు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం బాలపేట గ్రామ సర్పంచ్ కోసూరి వెంకట నరసరావు, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు పడాల రత్తయ్య, పాలెపురామారావు, పాలెపు వరప్రసాద్, పడాల శ్రీను, నరేష్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అమరయ్యను పరామర్శించిన మట్టా దయానంద్..



తల్లాడ, జూన్ 10 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని బాలపేట గ్రామానికి చెందిన తాళ్లూరి అమరయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ఆయనను శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అధైర్య పడద్దని అండగా ఉంటానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు మారెళ్ళ మల్లికార్జున్ రావు, చింతల నరేష్ ఉన్నారు.

## సీఎం కేసీఆర్ కు వికలాంగుల సామాజిక వర్గం తరపున ధన్యవాదాలు

**వికలాంగుల మండల అధ్యక్షుడు షేక్ ముస్తాఫా**



బోనకల్ , జూన్ 10 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో శుక్రవారం మంచిర్యాల వేదికగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు ప్రస్తుతం ఉన్న 3016 పెన్షన్ను 4116 రూపాయలుగా ప్రకటించిన సందర్భంగా బోనకల్ మండల వికలాంగుల అధ్యక్షుడు షేక్ ముస్తాఫా సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్తాఫా మాట్లాడుతూ దివ్యాంగులకు 1000 రూపాయల పెన్షన్ పెంచడం చాలా సంతోషంగా ఉందని, దీంతోపాటు ఎంతోమంది చదువుకొని ఖాళీగా ఉంటున్న వికలాంగుల కోసం బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, కులమతాలకు అతీతంగా వికలాంగుల బందును ప్రకటించాలని కోరారు.

## హడ్కో కాలనీ లోని సమస్యలు పరిష్కరించాలి

**కాలనీవాసులు ఈఓ వంశీకృష్ణకు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 11 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ పట్టణంలోని హడ్కో కాలనీలో నీటి , డ్రైనేజీల సమస్యలు పరిష్కరించాలని ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ ఛైర్మన్, బీ ఆర్ ఎస్ నాయకులు ఎండీ అహ్మద్ ఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ ఓ వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం డీ అహ్మద్ , కాలనీ వాసులు మాట్లాడుతూ హడుకో కాలనీలో కుళాయిల ద్వారా నీరు రావడంలేదని దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వర్షాకాలంలో ఇబ్బందులు రాకుండా కాలనీలోనీ డ్రైనేజీలు శుభ్రపరచాలని కోరారు.త్వరలో సమస్యలు పరిష్కరిస్తానని ఈ ఓ హామీ ఇచ్చారు.

## మృతుని కుటుంబానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



మేడిపల్లి, జూన్10 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ శాంతినగర్ కాలనీకి చెందిన తిరుపతి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతి నగర్ కాలనీ అధ్యక్షులు రాజు, రవి, నర్సింగ్, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సర్వ కృష్ణ యాదవ్ , ఆకాశ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఓ ఆర్ సి పట్టాల పంపిణీ

**అందజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఆర్డీవో రవీంద్రనాథ్**



బోనకల్ జూన్ 10 ప్రజా పాలన ప్రతినిధి:దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం బోనకల్ రైతు వేదికలో బ్రాహ్మణ పల్లి, గోవింద పురం (ఎల్) గ్రామాలకు చెందిన రైతులకు ఓ ఆర్ సి పట్టాలను నేరుగా లబ్ధిదారులకు అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణి చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ ఏళ్ల తరబడి సాగు చేస్తూ పట్టాలు లేకుండా ఇబ్బంది పడుతున్న దీర్ఘకాలిక సమస్యకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గొప్ప ఆలోచన చేసి రైతులందరికీ శాశ్వత పట్టాలను అందజేయడం గర్వించదగ్గ విషయమని, ఇంతటి గొప్ప ఆలోచనతో పేద రైతులకు సాస్విత పరిష్కారం చేసిన ముఖ్యమంత్రికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్, తాసిల్దార్ సంఘ శ్వేత, గిర్ధవర్ గుగులోతు లక్ష్మణ్, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, గోవిందపురం (ఎల్) సహకార సంఘం అధ్యక్షులు మాదినేని వీర భద్రం మండల రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, నాయకులు తమ్మారపు బ్రహ్మయ్య వివిధ హోదాల్లో ఉన్న అధికారులు,ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 966 కేసులు పరిష్కారం




మధిర జూన్ 10 ప్రజాపాలన ప్రతినిధి: శనివారం జాతీయ మెగా లోకదాలతో భాగంగా మధిర అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కార్తీక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన లోకదాలత్ బెంచ్ లో 966 కేసులు పరిష్కారం అయ్యాయి. వివరాల ప్రకారం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో13 క్రిమినల్ కేసులు, 15ఎక్సైజ్ కేసులు , ఎస్టిసి కేసులు 379 పరిష్కారం కాగా, 1,02,500 జరిమానా విధించడం జరిగింది. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 505 కేసులు పరిష్కారం కాగా 45 క్రిమినల్ కేసులు, 9 ఎక్సైజ్ కేసులు , ఎస్టిసి కేసులు 505 పరిష్కారం కాగా మొత్తం 1,35,500రూపాయలు జరిమానా విధించడం అయింది .ఈ సందర్భంగా న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కక్షిదారులు వ్యక్తిగత అహానికి పోకుండా సమాజంలో శాంతిగా జీవించడానికి గాను కేసులు రాజీ పడాల్సిందిగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. పుల్లారావు, న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు . జనార్దన్ రావు, పూర్ణచంద్రరావు, వెంకట్రావు, విజయ్ కుమార్, జే. రమేష్, .శ్రీను పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నాగలక్ష్మి ,భద్రయ్య, పోతుల కృష్ణారావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు ,సీఐ ఓ మురళి పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు



బీరుపూర్, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నర్సింహాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు ధరణి పోర్టల్ విద్యుత్ సరఫరా తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కార్యక్రమాలను వెల్లడించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీలత విద్యుత్ ఏఈ శ్రీనివాస్ ఆర్ఐ శ్రీనివాస్ లైన్ మెన్ సతీష్ ఎడ్ల సూశీన్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**బీసీ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 11 (ప్రజాపాలన,ప్రతినిధి) : బీసీల రథసారధి, నిరంతరం బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను,బీసీ సంక్షేమ సంఘం నాయకులు, జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ బీసీలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని, రానున్న కాలంలో బిసి ఉప కులాలు రాజ్యాధికారం సాధించుకోవడమే లక్ష్యంగా ఉండాలని, బీసీ ఉద్యమం ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరు బీసీ లు బడుగు బలహీన సామాజిక వర్గ ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాజుల జక్కయ్య, కోట వెంకన్న, మురళి గౌడ్, రాధిక, సుప్రజ,సంజీవ్,సురేష్ నరేష్ పింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొండితోక సుధాకర్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించిన జిల్లా సీనియర్ బిఆర్ఎస్ నాయకులు



మధిర: పుట్టినరోజు జరుపుకుంటున్న జిల్లా బిఆర్ఎస్ నాయకులు మొండితోక సుధాకర్ జన్మదిన వేడుకలు వారి గృహం నందు జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసే ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మదలా రామారావు, కోమటిరెడ్డి శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీను, చెరుకురి నాగార్జున, మదలా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# 2026 ఎన్నికలే లక్ష్యంగా విజయ్



చెన్నై, జూన్ 10, :తమిళనాట హీరో విజయ్ పాపులారిటీ ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న దక్షిణాది హీరోలలో విజయ్ ఒకరు. తాజాగా ఆయన రాజకీయ అరంగేట్రం గురించిన వార్తలు వినిపిస్తున్నాయి. 2026 అసెంబ్లీ ఎలక్షన్లు లక్ష్యంగా ఆయన సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ మేరకు విజయ్ రాజకీయ రంగలోకి అడుగుపెట్టబోతున్నట్లు నెట్టింట వార్తలు జోరందుకున్నాయి. పైగా ఈ మధ్యకాలంలో విజయ్ తమిళనాడులో పలు చోట్ల సంక్షేమ కార్యక్రమాల్లోనూ చురుగ్గాపాల్గొంటున్నారు. ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా నటుడు విజయ్ అందరికీ కేంద్రం ఆహారాన్ని అందించాలని నినాదాలు చేశారు. అంతేకాకుండా తమిళనాడులోని పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మరోవైపు పలువురు రాజకీయ నేతల బర్త్ డే వేడుకలకు వరుసగా హాజరవుతున్నారు.ఇక తాజాగా 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గం నుంచి పదో తరగతి, ఇంగర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు జూన్ 17న ఘనంగా సత్కరించనున్నారు. చెన్నై నీలగిరిలోని ఆర్కే కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ కార్యక్రమ నిర్వహణకు పెద్ద ఎత్తున్న ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానంతోపాటు, నగదు ప్రోత్సహకం కూడా అందించనున్నట్లు ఇప్పటికే విజయ్ పీపుల్స్ మూవ్‌మెంట్ ప్రకటించింది కూడా. గత కొంతకాలంగా విజయ్ కార్యచరణ చూస్తుంటే ఆయన రాజకీయాలను కేంద్రీకృతం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో విజయ్ త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అందుకే నియోజకవర్గం అనే పదం ప్రస్తావనకు వచ్చిందని పలువురు అభిమానులు భావిస్తున్నారు. 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం ఆయన నియోజకవర్గాలపై దృష్టి సారిస్తున్నారా? అనే సందేహం కూడా లేకపోలేదు.మరోవైపు విజయ్ పీపుల్స్ ఫోరమ్‌లో మత్స్యకారులు, మహిళా, విద్యార్థి, కార్మిక టీంలతో సహా మొత్తం 10 టీంలు ఉన్నాయి. ఈ పది టీంల ద్వారా 2026 ఎన్నికలు లక్ష్యంగా విజయ్ తన కార్యకలాపాలను 234 నియోజక వర్గాలో విస్తరింపజేయనున్నట్లు సమాచారం. ఇక విజయ్ రాజకీయ ప్రవేశం గురించిన వార్తలు రావడం ఇదేం తొలిసారి కాదు. ఇవి ఎంతరకు నిజమో తేలాలంటే దళపతి మౌనం వీడాల్సిందే. ఏదిఏమైనా సినీ గ్లామర్ రాజకీయాల్లో అందలం ఎక్కించడం మన దేశ రాజకీయాల్లో కొత్తేం కాదు.

# తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జుల్లో మార్పులు

హైదరాబాద్, జూన్ 10, : తెలంగాణలో ఎలక్షన్ మూడ్ వచ్చేసింది. పార్టీలన్నీ తమతమ వ్యూహాల్లో ఉన్నాయి. ఎత్తులు పై ఎత్తులతో ఓటరుకు గాలం వేసేందకు సిద్ధమయ్యాయి. పథకాలు, హామీలు, నేతల ఎంపిక, అవసరమైన మేర నాయకత్వాల్లో మార్పు. కాంగ్రెస్ సైతం దీనిపైనే ఫోకస్ పెట్టింది. కర్నాటకలో గెలుపు వ్యూహాలు రచించిన నేతలను తెలంగాణలో దించుతుంది. రాష్ట్ర వ్యవహారాల పర్యవేక్షణ బాధ్యతల్లో మార్పులు చేర్పులు చేసింది ఏఐసీసీ. రాష్ట్ర వ్యవహారాల కో-ఇంచార్జి ఎన్ఎస్ బోసు రాజుకు కర్నాటక మంత్రిగా వర్గంలో చోటు దక్కింది. దీంతో ఆయనను రాజకీయ బాధ్యతల నుంచి తప్పించారు. నదీమ్ జావేద్‌కు వేరే బాధ్యతలు అప్పగించేందుకు ఏఐసీసీ ప్లాన్ చేస్తోంది. తెలంగాణకు కో-ఇంచార్జిలుగా కొత్తవారిని నియమిస్తూ ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. బోసురాజు, నదీమ్ జావేద్ ల స్థానంలో ఏఐసీసీ కార్యదర్శులు మన్సూర్ అలీ ఖాన్, పీసీ విష్ణునాథ్‌లను నియమిస్తూ ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఇద్దరూ తక్షణమే తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావ్ ఠాక్రేకు రిపోర్ట్ చేయాలని ఆదేశించింది పార్టీవీరిలో పీసీ విష్ణునాథ్ ఇప్పటి వరకు కర్నాటక రాష్ట్ర వ్యవహారాల కో-ఇంచార్జిగా ఉన్నారు. అక్కడ పార్టీ విజయంలో భాగస్వామిగా ఉన్న విష్ణునాథ్ సేవలను త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణలో వినియోగించుకోవాలని ఏఐసీసీ భావించింది. ఆ మేరకు ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది.కర్నాటక విజయంతో టీ కాంగ్రెస్‌లో రెట్టించిన ఉత్సాహం కనిపిస్తోంది. జాతీయ నాయకత్వం సైతం తెలంగాణపై ఫోకస్ పెంచింది. తెలంగాణలో 5 పాయింట్ ఫార్ములాతో వ్యూహం సిద్ధం చేసింది. సీనియర్ల మధ్య సమన్వయం, ఆపరేషన్ ఆకర్ష్, సీనియర్ల ఘర్‌వాపసీ, చిన్నపార్టీలు, ప్రజాసంఘాలతో దోస్తీ, హామీలు, మ్యానిఫెస్టోలతో ఆకర్షణ,.. ఇలా వివిధ రకాలుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్న కాంగ్రెస్ తెలంగాణలో సత్తా చాటాలని అనుకుంటుంది.

# బీజేపీకి చేరికల తంటా




హైదరాబాద్, జూన్ 10, :సిద్ధాంతాలను పక్కన పెట్టేసి బలోపేతం పేరుతో వాపును పెంచేసుకున్న బీజేపీకి ఇప్పుడు చుక్కలు కనపడుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ తొలి నుంచీ పార్టీనే నమ్ముకుని ఉన్న పాత నాయకులకు.. చేరికల పేరిట వచ్చి చేరిన నేతలకు అస్సలు పొసగడం లేదు. దీంతో తెలంగాణలో బీజేపీ పరిస్థితి ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కు అన్నట్లుగా తయారైంది.బీజేపీ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో పార్టీలోకి చేరికలు ప్రోత్సహించడానికి ఏకంగా చేరికల కమిటీనే ఏర్పాటు చేసి ఆ కమిటీ ఇన్ చార్జిగా బయట నుంచి వచ్చి చేరినఈటలను నియమించారు. అసలు బీజేపీలో చేరిన నాటి నుంచీ ఈటలకు పార్టీలో ఉక్కపోత మొదలైందన్న వార్తలు వెలువడుతూనే ఉన్నాయి. అయినా సర్దుకుంటూ, సరిపెట్టుకుంటూ వచ్చిన ఈటలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తో మాత్రం సమన్వయం కుదరడం లేదని అంటున్నారు. ఈ తరుణంలోనే బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున వలసలు అంటూ వార్తలు వస్తున్నాయి. తెరాస నుంచి బహిష్కృతులైనప్పటి నుంచీ కమలం గూటిగా, హస్తం గూటికా అని తేల్చుకోలేక సతమతమౌతూ వస్తున్న పొంగులేటి శ్రీనివాసులరెడ్డి, జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఖరారైపోయిందివారలా ఖరారు చేసుకోవడానికి కొద్ది రోజుల ముందు ఈటల వారితో రహస్య భేటీ కావడం.. ఆ భేటీ తరువాత ఈటల స్వయంగా పొంగులేటి, జూపల్లిలు బీజేపీలో చేరే అవకాశం లేదని ప్రకటించడం, అంతటితో ఊరుకోకుండా వారే తనకు బ్రెయిన్ వాష్ చేశారని చెప్పడంతో ఈటల కూడా జంపై పోతారా అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమయ్యాయి. అసలు ఈటల తెరాస నుంచి బయటకు వచ్చేసిన తరువాత.. ఆయనంతట ఆయన రాలేదనుకోండి.. కేసీఆర్ బయటకు పంపారు అది వేరే విషయం. అయితే అప్పట్లో ఆయన కాంగ్రెస్ ను కాదని బీజేపీలో చేరడమే అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వామపక్ష భావజాలం ఉన్న ఈటల రాజేందర్ కాషాయ శిబిరంలో ఇమడగలరా అన్న అనుమానాలు అప్పట్లోనే వ్యక్త మయ్యాయి. సరే ఆయన బీజేపీలో చేరడమే కాదు.. తన రాజీనామాతో ఖాళీ అయిన హుజూరాబాద్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా రంగంలో నిలిచి భారీ మెజారిటీతో గెలిచారు.అయితే ఆ విజయం పూర్తిగా ఈటల వ్యక్తిగత విజయంగా అప్పట్లో పరిశీలకులు అభివర్ణించారు. అయితే ఎలా గెలిచినా ఆ స్థానం బీజేపీ ఖాతాలోనే పడింది అది వేరే సంగతి. ఆ విజయంతో రాష్ట్రంలో ఈటల ఎంత ప్రభావం చూపగలరో బీజేపీ హై కమాండ్ కు బాగా అర్థమైంది. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తో ఆయనకు పొసగకపోయినా.. విభేదాలు పలుమార్లు రచ్చకెక్కినా.. ఈటల ప్రాధాన్యత బీజేపీల ఇసుమంతైనా తగ్గలేదు. అయితే అప్పటి నుంచీ కూడా బండి, ఈటల మధ్య సమన్వయం కుదిర్చే విషయంలో బీజేపీ హై కమాండ్ మల్లగుల్లాలు పడుతూనే ఉంది.బండి సంజయ్ ను మార్చాల్సిందేనని బయట నుంచి వచ్చి పార్టీలో చేరిన నేతలు గట్టిగా పట్టుబడుతుండటంతో బీజేపీ అగ్రనాయత్వం దిక్కు తోచని స్థితిలో ఉంది. ఎవరిపైనైనా చర్య తీసుకుంటే.. కర్నాటక ఎన్నికల ముందు రాలినట్లు తెలంగాణ కమలంలో కూడా చాలా రేకలు రాలిపోతాయన్న భయం వారిని పట్టి పీడిస్తోంది. అందుకే మరోసారి ఈటల రాజేందర్ ను ఢిల్లీకి పిలిపించుకుంది. మరి ఈ సారి ఈటలను ఎలా సముదాయిస్తారో చూడాల్సి ఉంది. మొత్తం మీద గెలుపు ధీమా బీజేపీలో సన్నగిల్లిందనడానికి ఇటీవలి పరిణామాలు తార్కానంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## శంకరపట్నం మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బొంగోని అభిలాష్



శంకరపట్నం జూన్ 10 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బొంగోని అభిలాష్ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం శంకరపట్నం మండల అధ్యక్షుడిగా నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం, రాజ్యాధికార సాధన కోసం పూలే అంబేద్కర్ల స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. తన నియమకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ జక్కని సంజయ్ కుమార్ కి, బీసీ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు అభిలాష్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం: ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూన్10 (ప్రజాపాలన ప్రతినిధి) :ఆపద సమయాలలో సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదనిఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. సీఎం సహాయనిధికి మహమ్మద్ అజ్మల్ ఆదిల్ దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 60 వేల చెక్కును ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, మేకల ముత్యం రెడ్డి, చింతల నర్సింహా రెడ్డి, గిరిబాబు, రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు



శంకరపట్నం జూన్ 10 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినంను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ శ్రేణులు శనివారం ఆలయంలో అర్చన, ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి కవ్వంపల్లికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కాంగ్రెస్ నాయకులు ఊకంటి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలు సరే కానీ ప్రజల ఆశలు ఆకాంక్షల మాటేమిటి..?

**సిపిఎంఎల్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి ప్రభాకర్**



అశ్వారావుపేట ప్రజాపాలన ప్రతి నిధి, అశ్వారావుపేట మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా, వివరాల్లోకి వెళితే నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు దశాబ్దాల కాలంగా పోరాడి వందల మంది ఆత్మ బలిదానాలు చేసి త్యాగాలతో తెలంగాణ సాధిస్తే కెసిఆర్ కుటుంబం మాత్రమే భోగాలు అనుభవిస్తుందని పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర మహాసభల పిలుపుమేరకు అశ్వారావుపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరలేదని, అయినా సిగ్గు లేకుండా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించటం కడు సోచనియమని వారు విమర్శించారు. నీళ్ల నిధులు నియామకాలు ప్రజాస్వామ్య తెలంగాణ కావాలని పోరాడితే అవి ఏవి నెరవేరలేదని, రైతు రుణాలు మాఫీ కాలేదని, పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని, ఆసరా పింఛన్ల డబల్ బెడ్ రూములు ఇవ్వలేదని, ఈ సమస్యలన్నిటినీ పరిష్కారం చేయాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంగాల కల్లయ్య, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, ధర్ముల శ్రీరాములు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష విరాళం అందించిన చాగంటి చిన్నా



నరసాపురం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం వేములదీవి పంచాయితీలోని గొందిమూల సెంటరులో కొలువైన శ్రీ వినాయక స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో శనివారం చాగంటి ఉమానాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు చాగంటి మురళీకృష్ణ (చిన్న) స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, గణపతి హోమం కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక స్వామి వారి విగ్రహప్రతిష్ట, పూజా ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కార్యవర్గ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చాగంటి మురళీకృష్ణను ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్న మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జూన్ 10 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.25 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఎస్సీ కమ్యూ నిటీ హాల్ భవన నిర్మాణానికి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం భూమి పూజ నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా పరిపాలన చేస్తు న్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షే మం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో ప్రభు త్వం ఎనలేని కృషి చేస్తుందని చెప్పారు. అదేవిధంగా చందర్లపాడు లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మా ణానికి అడిగిన వెంటనే ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటా యించిన ఎంపీ కేశినేని నానికి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తాలపు న్నమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెలగపూడి వెం కటేశ్వరరావు, మండల కన్వీనర్ కందులనా గేశ్వరరా వు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, పలువురు వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పా ల్గొన్నారు.

## దొడ్డిదారిన రేట్లు పెంచుతూ విద్యుత్ వినియోగదారుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం -మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : వైసీపీప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలుగా వివిధ రకాల చార్జీలు రూపంలో విద్యుత్ బిల్లులు పెంచుతు ప్రజలపై 60 వేల కోట్ల భారం వేసిందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అయన తన కార్యలయంలో విలేకర్లుతో మాట్లాడతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సోదరుడు అవినాష్రెడ్డి పేరుతో ఉన్న శిరిడిసాయి ఎలక్ట్రికల్స్ ద్వారా 2,648 కోట్లు నాసిరకం విద్యుత్ పరికరాల కొనుగోలు చేసి తమ్ముడికి లబ్ధి చేకూర్చాడని విమర్శించారు. పదివేల రూపాయలకి అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్ ఇస్తా ఉంటే, తమ్ముడు కంపెనీ ద్వారా 37 వేల రూపాయలకి వేలకోట్ల రూపాయలు తమ్ముడు కంపెనీకి దోచిపెడుతున్నారన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా ఐదేళ్లలో ఒక్క రూపాయి బిల్లు పెంచడం గాని ఒక గంట విద్యుత్ కోతలు లేవన్నారు. నేడు ఎడాపెడా రేట్లు పెంచడమే కాకుండా అడ్డగోలు విద్యుత్ కోతలతో పరిశ్రమలు, ప్రజలు చాలా ఇబ్బంది పడుతునరన్నారు.

## సీఎం జగన్ సభకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా ఎస్పి రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 10.(ప్రజా పాలన ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా పర్యటన నేపథ్యంలో, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్ .ది.12.06.2023వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరులో జగనన్న విద్యా దీవెన కానుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా, పల్నాడు జిల్లా ఎస్పీ మరియు కలెక్టర్ ASL నిర్వహించి AP మోడల్ స్కూల్ వద్ద నిర్మించుచున్న సభా వేదిక మరియు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, పార్కింగ్ ప్రాంతములను ఎస్పీ గారు స్వయంగా పరిశీలించి ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుకు తగు చర్యలు తీసుకోవడం జరిగింది. పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల కొరకు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ . ఈ కార్యక్రమానికి ఆయా ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోకుండా తగినంతమంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ని నియమించి, ఎక్కడికక్కడ ట్రాఫిక్ డైవర్షన్స్ సూచించి,రాకపోకలకు అనువైన మార్గాలను సూచించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎక్కడికక్కడ ప్రత్యేక బలగాలు మరియు BD టీం వారి సహాయంతో ముమ్మర తనిఖీలు చేపట్టాలని, తగినంతమంది సిబ్బందిచే బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ ఐఏఎస్ , గౌరవ ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశీల రఘురాం ,పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) రామచంద్రరాజు , సత్తెనపల్లి డి.ఎస్.పి ఆదినారాయణ , ఇతర పోలీసు అధికారులు మరియు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెన్నెలకు ముదునూరి పరామర్శ



నరసాపురం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం 1 రైతు భరోసా కేంద్రంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంటుగా విధులు నిర్వర్తిస్తున్న కొత్తూరి వెన్నెలను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు శనివారం పరామర్శించారు. భీమవరం ఇంపీరియల్ హాస్పిటలుకు చేరుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు క్రిటికల్ కేర్ నందు చికిత్స పొందుతున్న కొత్తూరి వెన్నెలను పరామర్శించారు. వెన్నెల త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వెన్నెల త్వరగా కోలుకునే విధంగా ఆమెకు మెరుగైన వైద్య చికిత్సను అందించాలని ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

## ఘనంగా ఎమ్మెల్యే సీని హీరో బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు



గుడివాడ : వెనిగండ్ల పౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, సీనీ హీరో బాలయ్యకృష్ణ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం బైపాస్రోడ్డులోని వెనిగండ్ల రాము కార్యలయంలో హిందుపురం ఎమ్మెల్యే, సీనీ హీరో నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తోలుత బాలయ్య అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజా, నాయకులు గుత్తా చంటి, గడ్డం ప్రకాష్దాస్, రాధాకృష్ణ, జోగా బాలకృష్ణ, చల్లగుళ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏసుపాదం, తులసిరాణి, చిట్టిబాబు, సత్యసాయి, రమేష్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి వృద్దురాలని ఆశ్రమంలో చేర్చిన జనసేన ఆర్కె



గుడివాడ : ఒంటరి అయిన అవ్వ నీ ఆశ్రమంలో చేర్చి మానవత్వాన్ని చాటిన జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కె)ను పలువురు అభినందించారు. శనివారం స్థానిక బేతవోలులోని శాంతి వృద్దుల ఆశ్రమంలో కన్న కూతురు చనిపోయి, ఒంటరి అయిన అవ్వను అక్కున చేర్చుకుని ఆదుకున్న ఆర్కెను అదర్శంగా తీసుకోవలని పలువురు అన్నారు. ఈ సందర్భంగా ఆర్కె మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ముందుకు సాగుతున్నమన్నారు. పట్టణంలో అనేక సేవా కార్యక్రమలు చేస్తున్న మాకు ప్రజల నుండి వస్తున్న సహాయం మరువలేనిదన్నారు. కూతురు చనిపోయి ఒంటరిగా ఉన్న అవ్వ గురించి సమాచారం అందజేయగా వెంటనే స్పందించి ఆ అవ్వ పూర్తి బాధ్యత తీసుకుని ఆశ్రమంలో చేర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, గంట అంజి, చరణ్ తేజ్, పందిళ్ళ శీను, తదితరులు పాల్గొన్నారు.

## సాంఘీక నాటక రంగంలో ఉత్తమ దర్శకుడిగా వి.యస్ ఫౌండేషన్ చైర్మెన్ గొర్రెముచ్చు వందనం బెస్ట్ టాలెంట్



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 10: కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన వి.యస్ ఫౌండేషన్ ఛైర్మెన్ గొర్రెముచ్చు వందనం అంచెలు అంచెలుగా ఎదిగి తనకు అంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. పెరలి గ్రామం లో అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తు అందరి మన్నలను పొందుతున్నారు. అంతే కాకుండా గ్రామంలో ఇప్పటికి సాంస్కృతిక కార్యక్రమాలు, 60 సాంఘీక నాటకాల కు దర్శకత్వం వహించి రచయిత గా గుర్తింపు పొందారు. సాంఘీక నాటక రంగంలో ఉత్తమ దర్శకుడిగా ప్రతిభ కనబరిచిన నందుకు గాను లిటిల్ చాంపియన్ అకాడమీ ఆఫ్ ఇండియా నిర్వాహకులు బెస్ట్ టాలెంట్ అవార్డ్ తో సత్కరించారు.

## నరసరావుపేట పట్టణ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలికి చంద్రబాబు ప్రశంసలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలిని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం నాడు పార్టీ కార్యాలయానికి పిలిపించి ప్రశంసా పత్రంతో సన్మానించారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 5508 సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలిచారని సోషల్ మీడియాలో పార్టీ కార్యక్రమాలు ప్రచారం చేయడంలో ముందంజలో ఉన్నారని ఐటీడీపీ అధ్యక్షుడు చింతకాయల విజయ్ కొనియాడారు.నరసరావుపేట నియోజకవర్గంలో డా.చదలవాడ అరవింద బాబు గెలుపు కూడా ఇదే విధంగా పని చేసి డా.చదలవాడ అరవింద బాబును గెలిపించాలని విజయ్ ఐటీడీపీ అధ్యక్షుడు మస్తాన్ వలిని ఆదేశించారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ 63వ పుట్టినరోజు వేడుకలు



కారంపూడి... జూన్10...ప్రజాపాలన... ప్రతినిధి: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాచర్ల నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా కేక్ కట్ చేసి పులిహోర పంపణీ చేశారు.పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు వారసుడిగా సినీరంగ ప్రవేశం చేసి నాలుగు దశాబ్దాల పాటు పౌరాణిక,జానపద,సాంఘీక ,ఫ్యాక్షన్ పాత్రలను అవలీలగా పోషించి అగ్ర కథానాయకుడు గా నేటికీ ప్రేక్షకుల మన్ననలు పొందడమే కాక తండ్రి ఆశయ సాధన కోసం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా పేదలకు సేవలు అందిస్తూ హాస్పిటల్ ను భారత దేశం లోనే రెండవ స్థానంలో నిలపడం గొప్ప విషయం అన్నారు. అటు రాజకీయాలలో కూడా హిందూపురం శాసనసభ్యుడు గా రెండు సార్లు ఎన్నిక అయ్యి ప్రజాసేవలో అలుపు లేకుండా పని చేస్తూ తెలుగు దేశం పార్టీకి చంద్రబాబునాయుడు కీ కార్యకర్తలకు అండగా నిలిచి పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ వున్నారు అని వారు అన్నారు.బాలకృష్ణ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలి అని నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో జీవించాలి అని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ,సీనియర్ నాయకులు పంగులూరు అంజయ్య,చప్పిడి రాము,మస్తాన్ జాని,తోట నరసింహారావు,నాగారపు రామకృష్ణ,బత్తుల హరి,కాల్వ పేరయ్య,మహంకాళి శ్రీను,బొంకురి నాగేశ్వర రావు,పవన్,మల్లిఖార్జున ,జనిబాష తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుకు నీరు విడుదల



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం ఎత్తిపోతల పథకం ద్వారా ఖరీఫ్ సాగుకు నీరును ఎత్తిపోతల పథకం అధ్యక్షులు శ్రీ గోలి శ్రీనివాసరావు విడుదల చేయుట జరిగినది. ఈ కార్యక్రమములో డైరెక్టర్లు శ్రీమతి గంధం దేవి పార్వతి,శ్రీమతి చదలవాడ మహాలక్ష్మి, మారిశెట్టి మంగరాజు, కోడూరి బులి వెంకటరావు మరియు ఆయకట్టు రైతులు నీరుకొండ బ్రహ్మానందరావు,గంధం శ్రీను,కాకర్ల బుల్లియ్య,నీరుకొండ శివబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.అధ్యక్షులు శ్రీ గోలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు ఐదు గ్రామాలకు నీరు అందిస్తున్నామన్నారు కనుక రైతులు చెల్లించవల్సిన నీటి తీరువా బకాయిలు వెంటనే చెల్లించి ఎత్తిపోతల పథకం అభివృద్ధికి సహకరించవలసినదిగా రైతులను కోరారు.

# సినిమాస్కోప్

## వరుసగా బాలయ్యకి స్టన్నింగ్ వర్క్ ఇస్తున్న థమన్.!



మన టాలీవుడ్ లో కొన్ని ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ లు ఎప్పుడూ కూడా కాస్త స్పెషల్ గానే ఉంటాయి. మరి అది దర్శకుడు హీరో, దర్శకుడు సంగీత దర్శకుడు అలాగే హీరో సంగీత దర్శకుడు కాంబోస్ కూడా ఉన్నాయి. మరి ఇలాంటి క్రేజీ కాంబినేషన్స్ లో అయితే సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సహా టాలీవుడ్ మాస్ నందమూరి బాలకృష్ణ కూడా ఒకరు. మరి బాలయ్య కి మొదటిసారి "డిక్టేటర్" కి వర్క్ చేసిన థమన్ అప్పుడే సాలిడ్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ సహా ఆల్బమ్ ని ఇచ్చాడు. ఇక అఖండ తో అయితే ఊహించని ఆల్బమ్ మరియు ట్రాన్స్ లోకి తీసుకెళ్లిపోయే స్కోర్ అందివ్వగా నెక్స్ట్ వీరసింహా రెడ్డి సినిమాకి కూడా స్టన్నింగ్ మ్యూజిక్ ని అందించాడు. దీనితో ఇక బాలయ్య సినిమా అంటే థమన్ విషయంలో ఎలాంటి డౌట్ పెట్టుకోనక్కర్లేదు అని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యిపోయారు. ఇక వీటి తర్వాత చేస్తున్న హ్యాట్రిక్ సినిమానే "భగవంత్ కేసరి" కాగా దీనిపై కూడా ఎలాంటి డౌట్స్ ఫ్యాన్స్ లో లేవు. మరి ఆ అంచనాలకి తగ్గట్టుగానే ఈ చిత్రం టీజర్ లో మరోసారి థమన్ తన ఫ్యాన్ బాయ్ మ్యూజిక్ ని అందించాడు. దీనితో మరోసారి థమన్ వర్క్ విషయంలో మాత్రం ఫ్యాన్స్ సహా మ్యూజిక్ లవర్స్ కూడా ఇంప్రెసివ్ గా ఫీల్ అవుతున్నారు.

## తమ ప్రేమ అప్పుడే మొదలైందన్న లావణ్య..!

ఎప్పటి నుంచో జరుగుతున్న ప్రచారానికి తాజాగా తెరపడింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి ల ఎంగేజ్మెంట్ అంగరంగ వైభవంగా జరిగింది. వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని త్వరలో పెళ్లి చేసుకుంటారు అంటూ చాలా కాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది. అయితే ఈ విషయంపై ఏనాడు వరుణ్ కానీ లావణ్య గానీ ఏనాడు స్పందించలేదు. కానీ డైరెక్ట్ గా ఎంగేజ్మెంట్ చేసుకొని ఆ ఫోటోలు షేర్ చేసి అందరికీ తమ ప్రేమను కన్ఫామ్ చేశారు. వీరిద్దరి ప్రేమ పెళ్లి విషయంపై ఈ మధ్యకాలంలోనే వార్తలు వచ్చాయి. కానీ వీరి ప్రేమ ఎప్పుడో మొదలైంది. వీరిద్దరి మొదటి సినిమా 2017లో విడుదల అయ్యింది. కానీ మూవీ షూటింగ్ 2016లోనే మొదలైంది. ఇక వీరిద్దరి ప్రేమ కూడా ఆ సమయంలోనే మొదలైందట. ఈ విషయాన్ని లావణ్య తాజాగా



తెలియజేసింది. తమ ప్రేమ 2016లో ప్రారంభమైందని శాశ్వత ప్రేమను కనుగొన్నాను అని అంటూ తన ఎంగేజ్మెంట్ ఫోటోల కింద ఆమె షేర్ చేయడం గమనార్హం. వారిద్దరూ ఎంగేజ్మెంట్ ఉంగరాలతో పాటు ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోలను ఆమె షేర్ చేయడం విశేషం. కాగా ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ జంటకు నెట్టింట శుభాకాంక్షాల వర్షం కురిపిస్తున్నారు. మీ జంట జీవితాంతం ఇలా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ విషెస్ తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా వీరి ఎంగేజ్మెంట్ ఘనంగా కుటుంబసభ్యుల మధ్య జరిగింది. మెగా ఫ్యామిలీ మొత్తం హాజరైనట్లు తెలుస్తోంది. కాగా వరుణ్లావణ్య లు చాలా సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నా ఎక్కడ బయటకు ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడటం విశేషం. కాగా వరుణ్ లావణ్యలకు మిస్టర్ మూవీ సమయంలో పరిచయం ఏర్పడింది. 2016లో తెరకెక్కిన ఈ సినిమాకి శ్రీనువైట్ల దర్శకత్వం వహించారు. ఈ మూవీ సమయంలోనే వీరి మధ్య ప్రేమ చిగురించిందని తెలుస్తోంది. ఇక లావణ్య ఉత్తరప్రదేశ్ కి చెందిన యువతి కాగా అందాల రాక్షసి సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ప్రస్తుతం వరుణ్ తేజ్ రెండు సినిమాలు చేస్తున్నారు. అందులో ఒకటి... ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో 'గాంఢీవదారి అర్జున'. మరొకటి... ఏవియేషన్ థ్రిల్లర్. దానిని సోనీ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం బుడాపెస్ట్ సిటీలో ప్రవీణ్ సత్తారు యాక్షన్ థ్రిల్లర్ సినిమా షూటింగ్ చేస్తున్నారు.

## పవన్ "ఓజి" లో ఈ ఫేమస్ యంగ్ నటుడు.!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సాలిడ్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "ఓజి" కోసం అందరికీ తెలిసిందే. పవన్ శరవేగంగా కంప్లీట్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ రీసెంట్ గానే మూడో షెడ్యూల్ స్టార్ట్ చేసుకుంది. ఇక ఇదిలా ఉండగా ఈ షెడ్యూల్ తో అయితే ఓ యంగ్ అండ్ ఫేమస్ నటుడు ఈ సినిమాలో ఉన్నట్టుగా తెలుస్తోంది. మరి నటుడు ఎవరో కాదు తన బేస్ వాయిస్ తో అటు తమిళ్ సహా మన తెలుగు ఆడియెన్స్ లో కూడా మంచి ఫేమ్ ఉన్న నటుడు అర్జున్ దాస్ అట. మరి ఈ నటుడు ఓజి సెట్స్ లో జాయిన్ అయ్యినట్టు గా కొన్ని ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అలాగే ఇతని వాయిస్ లో పవన్ పై సరైన ఎలివేషన్ పడితే నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది అని పవన్ ఫ్యాన్స్ మరింత ఎగ్జైట్ అవుతున్నారు.




## మలయాళి సెన్సేషనల్ ముద్దుగుమ్మ టాలీవుడ్ ఎంట్రీ కన్ఫర్మ్

హృదయం... డియర్ ఫ్రెండ్.. జయ జయ జయ హే చిత్రాలతో మలయాళ సినీ ప్రేమికులనే కాకుండా సౌత్ ఇండియన్ సినీ ప్రేక్షకులను అలరించిన ముద్దుగుమ్మ దర్శన రాజేంద్రన్. ఈమె సోషల్ మీడియాలో ఈ మధ్య కాలంలో సెన్సేషన్ అనడంలో సందేహం లేదు. ఈ మధ్య కాలంలో మలయాళంలోనే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈమెకు నటించే ఆఫర్లు వస్తున్నాయి. ఈ మలయాళి ముద్దుగుమ్మ తెలుగు లో ఎంట్రీకి సిద్ధం అయ్యింది. ఇటీవలే అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా సినిమా బండి ఫేమ్ కాంద్రేగుల ఒక సినిమా రూపొందబోతున్నట్లుగా ప్రకటన వచ్చింది. ఇప్పుడు ఆ సినిమాలో దర్శన రాజేంద్రన్ కూడా కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా అధికారికంగా ఈ ఫోటోతో క్లారిటీ ఇచ్చారు. విభిన్నమైన చిత్రంగా నిలిచిన 'సినిమా బండి' తో దర్శకుడిగా మంచి పేరును సొంతం చేసుకున్న కాంద్రేగుల ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ సినిమాను రూపొందించేందుకు సిద్ధం అయ్యాడు. హీరోయిన్స్ ఇద్దరు ఈ సినిమాలో కనిపించబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. అనుపమ పరమేశ్వరన్ మరియు దర్శన రాజేంద్రన్ ఇద్దరు కూడా టాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉన్న హీరోయిన్స్. కనుక ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అవ్వడం ఖాయం. ఇక ఈ సినిమా లో మలయాళి నటుడు కీలక పాత్రలో నటించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇద్దరు హీరోయిన్స్ నటిస్తున్న నేపథ్యం లో ఇది ఉమెన్ సెంట్రిక్ మూవీ అయ్యి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా గురించి ఇతర



అప్డేట్స్ ఏమీ లేవు. త్వరలోనే అన్ని వివరాలను వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. సినిమా బండి యొక్క ఎగ్జిక్యూటివ్ గా వ్యవహరించిన విజయ్ డొంకాడ ఈ సినిమాను నిర్మించబోతున్నారు.


## స్టైలిష్ స్లిమ్ లుక్ లో మోక్షజ్ఞ.. ఎంట్రీకి సిద్ధమేనా?



నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీ పరిశ్రమలో ప్రముఖ హీరోగా పరిచయం కాబోతున్నట్లు వార్తలు అయితే వస్తున్నాయి. ఆయన త్వరలో సినీ రంగ ప్రవేశం చేయనున్నట్లు ఇప్పటికే టాలీవుడ్ వర్గాల్లో వార్తలు గుప్పుమంటున్నాయి. అయితే ఎంత ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఉన్నప్పటికీ... టాలెంట్ లేకపోతే ఇండస్ట్రీలో నిలబడలేరు. టాలెంట్ తో పాటు.. చూడటానికి కాస్త అందం కూడా ఉండల్సిందే. అయితే నిన్న మొన్నటి వరకు మోక్షజ్ఞ... బొద్దుగా ఉండే వాడు. ఇప్పుడు ఒక్కసారిగా స్లిమ్ లుక్ లోకి మారిపోయాడు. మోక్షజ్ఞ స్టైలిష్ లుక్ లో దర్శనం ఇచ్చాడు. ఇతని లుక్ కు నెటిజన్స్ అయితే ఫిదా అయిపోతున్నారు. మరో యంగ్ సింహం వచ్చేస్తుందని అంటున్నారు. మోక్షజ్ఞ తన స్నేహితులతో కలిసి కనిపించిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. స్లిమ్గా కనిపించడమే కాకుండా హ్యాండ్సమ్ లుక్ లో కూడా ఉన్నాడు. నందమూరి కుటుంబ వారసుడిగా ఎంట్రీ ఇవ్వనున్న మోక్షజ్ఞ.. అందరి అంచనాలను సైతం అందుకోవాలి. అందుకోసమే ఇలా స్టైలిష్ లుక్ లోకి మారిపోయారని తెలుస్తోంది. ఇక లెజెండరీ ఫిల్మ్ మేకర్ సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో తెరకెక్కిన ఆదిత్య 369 సినిమా ఎంత హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమా బాలకృష్ణ కెరియర్ లో గుర్తుండి పోయే సినిమా. ఆయనకు మంచి పేరును తీసుకువచ్చింది. అయితే ఈ సినిమాను సీక్వెల్ చేయనున్నట్లు వార్తలు వచ్చాయి. ఆదిత్య 999 పేరుతో మోక్షజ్ఞను లెజెండరీ ఫిల్మ్ మేకర్ సింగీతం శ్రీనివాసరావు ఇండస్ట్రీకి హీరోగా పరిచయం చేస్తాడని అప్పట్లో వార్తలు వచ్చాయి. ప్రస్తుతానికి అయితే మోక్షజ్ఞ... ఆదిత్య 369 సిక్వేల్ లో చేస్తాడా లేదా అనేది క్లారిటీ లేదు. మరి ఇంకా ఏదైనా సినిమా చేస్తాడా అనే విషయంపై ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. అయితే ఆయన అరంగేట్రంపై గందరగోళం ఇంకా కొనసాగుతోంది. మరోవైపు మోక్షజ్ఞ తన తండ్రి వారసత్వంతో పాటు.. అభిమానుల అంచనాలను అందుకోవాడనికి ప్రయత్నాలు మొదలు పెట్టాడు. అందులో భాగంగానే స్లిమ్ గా మారినట్లు తెలుస్తోంది. అతని టాలీవుడ్ ఎంట్రీ కోసం ప్రేక్షకులు అభిమానులు అయితే ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## క్రేజీ.."సలార్", "యానిమల్" ట్రీట్ ఒకేసారి.?

ప్రస్తుతం పాన్ ఇండియా సినిమా దగ్గర భారీ అంచనాలు ఉన్న లేటెస్ట్ చిత్రాల్లో అయితే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న అన్ని సినిమాలు కూడా ఓ రేంజ్ లో హైప్ ఉండగా ఈ సినిమాల్లో లేటెస్ట్ గా "ఆదిపురుష్" అనే భారీ చిత్రం రిలీజ్ కి సిద్ధంగా ఉండగా ఈ సినిమా జూన్ 16న అయితే గ్రాండ్ ట్రీట్ కి రెడీ అవుతుంది. ఇక ఈ చిత్రంతో అయితే ప్రభాస్ నటిస్తున్న సెన్సేషనల్ మాస్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" టీజర్ అయితే అటాచ్ చేసి రిలీజ్ చేస్తారని సాలిడ్ బజ్ ఉంది. ఇక దీనితో పాటుగా అయితే ఆదిపురుష్ తో బాలీవుడ్ నుంచి మోస్ట్ అవైటెడ్ గా ఉన్న మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ "యానిమల్" టీజర్ కూడా అటాచ్ చేస్తున్నారు అంటూ రూమర్స్ వినిపిస్తున్నాయి. అలాగే రెండు సినిమాలకి కూడా ప్రభాస్ తో లింకప్ ఉంది కాబట్టి ఈ క్రేజీ మూవ్ అయితే ఆశించవచ్చు. ఒకవేళ నిజం అయితే మాత్రం ఆదిపురుష్ తో పాటుగా మూవీ లవర్స్ కి ఆరోజు పండగే అని చెప్పాలి.




మాస్టర్ కీ TV
Jai B Bhoomi News Channel Limited
CIN NO: U74999TG2018PLC128263

మాస్టర్ కి టీవీ ఛానల్ లో డైరెక్టర్స్ ని ఈ క్రింది విభాగాల నుంచి తీసుకొనబడును

1. ప్రతి కులం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
2. ఒక్కొక్క డిపార్ట్ మెంట్ నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
3. సమస్యల గురించి పోరాడే ఒక్కొక్క సోషల్ విభాగం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
4. మైనార్టీస్, ముస్లిం, క్రిస్టియన్, బుద్ధిస్ట్ మొదలగు వారి నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
5. అభ్యుదయ వాదుల నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
6. ఒక్కొక్క పార్లమెంట్ నుంచి లేక జిల్లా నుంచి ఒక్కొక్క స్టాఫ్ రిపోర్టర్ ని తీసుకొనబడును.
7. మహిళలు & N.G.O ల నుండి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
8. యూత్ సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
9. కార్మిక సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి నాయకులను తీసుకొనబడును.

ఇంకా మీకు తెలిసిన విభాగాలను తెలియపరచగలరు

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్, IRS-vrs
చైర్మన్ మాస్టర్‌కీ టీవీ ఛానల్
(జై బి భూమి న్యూస్ ఛానల్ లిమిటెడ్)

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989